Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered
with in 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 181 విశాఖపట్నం, 30 ఏప్రిల్ 2025 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విలేఖరులు కావలెను
రాజమండ్రి, కొవ్వూరు, చాగల్లు, నిడదవోలు, దేవరపల్లి మండలాలకు విలేకరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్ : 9100986584, 9553574250




## అమరావతిలో ప్రధాని పర్యటన

### ఏర్పాట్లపై పోలీసులతో హోంమంత్రి ఆరా



**అమరావతి (విశాఖ సమాచారమ్) :** అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభానికి మే 2న ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్‌కు రానున్నారు. ప్రధాని రాక సందర్భంగా ఏపీ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తోంది. ప్రధాని సభ జరిగే ప్రాంతాన్ని ఇప్పటికే సీఎం చంద్రబాబు ...(మిగతా 2లో)

## రాజ్యసభకు పాకా నామినేషన్ దాఖలు

### చంద్రబాబుతో బిజెపి నేతల మర్యాదపూర్వక భేటీ



**అమరావతి, విశాఖ సమాచారమ్ :** ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ నేత పాకా వెంకట సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు.. ఏపీ శాసనసభ ప్రాంగణంలో రిటర్నింగ్ అధికారి వనితారాణికి తమ నామినేషన్ పత్రాలను అందించారు. నామినేషన్ పత్రాల దాఖలు కార్యక్రమంలో కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్సీ సోము ...(మిగతా 2లో)



### చందనోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

### తిరుపతి మంగళంలో దారుణం

భవనంపై నుంచి పడి ముగ్గురు కార్మికుల దుర్మరణం 2

## పాక్ ఎయిర్‌లైన్లకు భారత గగనతలం మూసివేత..?



**పహల్గాం :** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. తమపై ఆంక్షలు విధించిందనే అక్కసుతో భారత్‌పై పాకిస్థాన్ విషం చిమ్మింది. తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలపై నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో న్యూదిల్లీ కూడా దీనిపై ప్రతీకార చర్యలకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. పాక్ విమానయాన సంస్థలకు మన గగనతలాన్ని ) మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. "ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు" అని కేంద్ర ...(మిగతా 2లో)

## ఎంతో కొంత వాటా ఇవ్వండి చాలు




**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దెబ్బకు చైనా కంపెనీలు భారత్ వైపు చూస్తున్నాయి. చైనాపై అమెరికా అధిక టారిఫ్‌లు విధించినందున, భారతీయ సంస్థలతో జట్టుకట్టి, ఇక్కడ నుంచి ఎగుమతులు చేసేందుకు వ్యూహాలు రూపొందించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే చైనా సంస్థ హయర్ అనుబంధ హయర్ ఇండియాలో వాటా కొనుగోలు విషయంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ముందు వరుసలో ఉంది. ఓల్టాస్‌తో జతకట్టేందుకు, టాటాలతో షాంఘై హైలీ గ్రూప్ చర్చలు ...(మిగతా 2లో)

## పాక్‌కు అనుకూలంగా మాట్లాడితే అక్కడికే వెళ్లిపోండి: పవన్‌కల్యాణ్



**మంగళగిరి :** మత ప్రాతిపదికన 26 మందిని చంపినా పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదని, అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్లిపోవాలని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మత ప్రాతిపదికన చంపడం సరికాదన్నారు. ఇటీవల జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి మంగళగిరి సి.కె.కన్వెన్షన్‌లో హాలులో నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమని, ఇలాంటి విషయాలపై ఓట్లు, సీట్ల ...(మిగతా 2లో)

2nd pages11.qxd 4/29/2025 9:10 PM Page 2



# చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది



## చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతాకాదు

## జిల్లా పార్టీలో మీరే సర్వస్వం..గెలుపు బాధ్యతా మీదే

## పార్టీ జిల్లా అధ్యక్షులతో భేటీలో జగన్ దిశానిర్దేశం

**అమరావతి, (విశాఖ సమాచారమ్ ) :** జిల్లాల్లో మీరే సర్వం.. మీరే పార్టీ.. పార్టీయే మీరు.. అని వైకాపా అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్ అన్నారు.అంతే కాదు జిల్లాల్లో అన్నిస్థానాల్లో గెలిపించాల్సిన బాధ్యత కూడా మీదే అంటూ జిల్లా అధ్యక్షులపై కీలక బాధ్యతలు మోపారు. వైసీపీ జిల్లా అధ్యక్షులతో పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన జగన్.. పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తూ.. కీలక సూచనలు చేశారు.. చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.. రెడ్ బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో అమలవుతోంది.. చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతాకాదు.. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్నిరంగాల్లోనూ విధ్వంసమే.. విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది.. మద్దతు ధరలు దొరక్క రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వివిధ జిల్లాల్లో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు గుప్పించారు.. అయితే, రైతుల తరఫున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది.. ఆ మేరకు జిల్లాల్లో రైతులకు అండగా ఉండాలి.. రైతుల డిమాండ్లపై పోరాటం చేయాలి. వీటిని

ప్రజల్లోకి బాగా తీసుకువెళ్లాలి అని సూచించారు.. సాధారణంగా రెండు, మూడు సంవత్సరాలు అయితే కానీ.. ప్రభుత్వంపై వ్యతిరేకత బయటకు కనిపించదు.. కానీ, ఏడాదిలోపే కూటమి ప్రభుత్వంమీద వ్యతిరేకత తీవ్రంగా వచ్చిందన్నారు వైఎస్ జగన్.. అందుకే యుద్ధ ప్రాతిపదికన కమిటీ- నిర్మాణం పూర్తిచేయాలి..

దీని తర్వాత పార్టీ పరంగా మీకూ, నాకూ పూర్తిగా పని ఉంటు-ంది. అందరం కలిసికట్టు-గా పార్టీపరంగా కార్యక్రమాలు బలంగా ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు.. జిల్లాలో పార్టీ ఓనర్‌షిప్ మీది.. ప్రజా సంబంధిత అంశాల్లో ఒకరి ఆదేశాల కోసం మీరు ఎదురు చూడొద్దు.. మీకు మీరుగా స్వచ్ఛందంగా కదలాలని స్పష్టం చేశారు.. నియోజకవర్గ ఇన్‌ఛార్జితో కలిసి మొదట కదలాల్సిందే మీరే.. ప్రజలకు అండగా మీరు చేస్తున్న కార్యక్రమాల వల్ల అది రాష్ట్రస్థాయి దృష్టిని ఆకర్షిస్తుంది. దీని ద్వారానే మీ పనితీరు బయటపడుతోందన్నారు జగన్.. ఇక, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ మన్ననలు పొందాల్సిన బాధ్యత మీదన్నారు జగన్.. సమాజంలో గొంతులేని వారికి బాసటగా నిలిచేది వైసీపీయే.. ప్రతి సమస్యలోనూ బాధితులకు తోడుగా నిలిచేది వైసీపీయేనన్న జగన్.. మే నెలలోపు మండల కమిటీ-లు పూర్తిచేయాలి.. జూన్-జులైల్లో గ్రామస్థాయి, మున్సిపాల్టీలల్లో డివిజన్ కమిటీ-లు పూర్తిచేయాలి.. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరులో బూత్ కమిటీ-లు ఏర్పాటు- కావాలి.. జిల్లా స్థాయి నుంచి పార్టీని గ్రామస్థాయి వరకూ తీసుకువెళ్లే బాధ్యతల్లో మీరు ఉన్నారని తెలిపారు.. పార్టీ వ్యవస్థీకృతంగా ముందుకు సాగాలి... జిల్లా అధ్యక్షుల పాత్ర పార్టీలో చాలా కీలకమైనదని.. మీమీ జిల్లాల్లో పార్టీ మీద మీకు పట్టు- ఉండాలన్నారు.. పార్టీ బలోపేతం కోసం గట్టిగా కృషిగా చేయాలి. బాధ్యతల నుంచే అధికారం వస్తుంది. జిల్లాల్లో మీరే సర్వం.. మీరే పార్టీ.. పార్టీయే మీరు. జిల్లాల్లో అన్నిస్థానాల్లో గెలిపించాల్సిన బాధ్యత మీదే.. అదే తలంపుతో పార్టీని నడపాలని దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో గెలిపించే బాధ్యత మీది.. అది మీ ప్రధాన బాధ్యత.. దీనికోసం ఏం చేయాలన్నదానిపై మీరు గట్టిగా పనిచేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ ప్రతి కమిటీ బలంగా ఉండాలి. ఏదైనా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పనితీరు బాగోలేకపోతే పిలిచి చెప్పగలగాలి. అప్పటికీ పనితీరు బాగోలేకపోతే ప్రత్యామ్నాయం చూడ్డంలో మీ భాగస్వామ్యం కీలకం అన్నారు.. పార్టీలో ఇద్దరి మధ్య వివాదం ఉన్నప్పుడు పిలిచి సమన్వయం చేయాల్సిన బాధ్యత మీది. మీ పరిధిలో 7కు ఏడు గెలిపించాల్సిన బాధ్యత మీది. బాధ్యత, అధికారం రెండూ తీసుకోండి. మీరు సమర్థులని భావించి, మీకు ఈ బాధ్యతలు అప్పగించడం జరిగింది. అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమన్వయం చేయడం, జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ కమిటీ- నిర్మాణం మీ ప్రధాన బాధ్యత. అలాగే ప్రజా సంబంధిత అంశాల్లో చురుగ్గా ఉండాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మన నాయకత్వ ప్రతిభ బయటపడుతుంది. భారీ లక్ష్యం ఉన్నప్పుడే బ్యాట్స్‌మన్ ప్రతిభ బయట పడుతుంది. అప్పుడే ఆ బ్యాట్స్‌మెన్ ప్రజలకు ఇష్టుడు అవుతాడు. ఇదికూడా అంతే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మనం చేసే పనులవల్ల మనం ఎలివేట్ అవుతాం. ప్రజల దగ్గర, పార్టీలోనూ గౌరవం పెరుగుతుంది. ఇమేజీ పెరుగుతుంది. మన పనితీరు వల్లే మనం మన్ననలను పొందగలుగుతామని కీలక సూచనలు చేశారు.

# దేశ వ్యతిరేకులపై స్పైవేర్ ఉపయోగిస్తే తప్పేంటీ?

## 'పెగాసస్'పై సుప్రీం కీలక వ్యాఖ్యలు



**ఢిల్లీ:** దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ స్పైవేర్‌ను) వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగిఉండటం తప్పులేదని కోర్టు స్పష్టంచేసింది. అయితే, అది ఎలా, ఎవరిపై ఉపయోగించారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది.

పెగాసస్ ) ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈసందర్భంగా పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందా? లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపి సాంకేతిక నిపుణుల బృందం నివేదిక కోసం సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకూ ఆ నివేదిక అందలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ.. "దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక అందులో తప్పేముంది. అయితే, దాన్ని ఎవరిపైన ఉపయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా.. దేశ వ్యతిరేక శక్తులపై దీన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై ఉపయోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరకూడదు. అయితే, సామాన్య పౌరుల గోప్యతకు మేం తప్పకుండా రక్షణ కల్పిస్తాం" అని స్పష్టంచేసింది. ఇక, సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. "దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే.. వారికి సమాచారం అందిస్తాం. అంతేగానీ.. వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదు" అని ధర్మాసనం స్పష్టం చేసింది.

### ఏంటీ పెగాసస్ దుమారం..?

ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్ఓ గ్రూప్ అనే సంస్థ 'పెగాసస్' స్పైవేర్‌ని అభివృద్ధి చేసింది. నిఘా కార్యకలాపాల కోసం ఈ స్పైవేర్‌ను ఎన్ఎస్ఓ పలు ప్రభుత్వాలు, ప్రభుత్వ అధీనంలో పనిచేసే సంస్థలకు విక్రయిస్తుంటుంది. అయితే, ఈ పెగాసస్‌ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారంటూ 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది. భారత్ నుంచి 300 మంది ఫోన్లు హ్యాక్ అయినట్లు పేర్కొంది. వీరిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నట్లు తెలిపింది. దీంతో ఈ వివాదం దేశ రాజకీయాలను కుదిపేసింది. అనంతరం దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే పెగాసస్‌పై విచారణకు ఆదేశించిన సుప్రీం.. ముగ్గురు సభ్యులతో స్వతంత్ర నిపుణుల కమిటీని నియమించింది. ఆ కమిటీ

# తిరుపతి మంగళంలో దారుణం

## భవనంపై నుంచి పడి ముగ్గురు కార్మికుల దుర్మరణం



**తిరుపతి (విశాఖ సమాచారమ్) :** నిర్మాణంలో ఉన్న భవనంపై నుండి ప్రమాదవశాత్తూ పడి ముగ్గురు కార్మికులు మృతి చెందిన ఘటన మంగళవారం తిరుపతి జిల్లాలో జరిగింది. మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ తుడా క్వార్టర్స్ హెచ్ఐజి ఫ్లాట్ నెంబర్ 63 లో 5 అంతస్తుల భవన నిర్మాణం జరుగుతుంది. భవన యజమాని అండాలయ్య జిపిఎస్ జీ ప్లస్ 3 కి అనుమతి తీసుకొని 5 అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. ఉదయం నలుగురు మేస్త్రీలు భవనం 5వ అంతస్తు గోడకు పూత పని చేయడానికి వేసుకున్న బెడ్ కర్ర విరిగిపోవడంతో ఈ ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు కిందికి పడిపోయి మరణించారు. విషయం తెలుసుకున్న తిరుపతి రూరల్ డిఎస్పి, ఆర్డీవో రామ్మోహన్, తిరుపతి అర్బన్ తాసిల్దార్ భాగ్యలక్ష్మి, సిఐ సునీల్ కుమార్, సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చనిపోయిన ముగ్గురు కార్మికులు ఒంగోలుకు చెందిన వసంత్ (40), ఒంగోలు శీను (38), పెళ్ళకూరు మండలం, అక్క గారి పేట గ్రామం కు చెందిన బోటతొట్టి శ్రీనివాసులు (38) గా గుర్తించారు. 108 సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి కిందపడిన కార్మికులను పరిశీలించి వారు మృతి చెందినట్లు-గా నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అమరావతిలో ప్రధాని పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

నాయుడు పరిశీలించగా.. తాజాగా హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని పర్యటన దృష్ట్యా కట్టు-దిట్టమైన భద్రత ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రధాని రాక సందర్భంగా 6 వేల మందితో భద్రత ఏర్పాటు- చేసినట్లు మంత్రి అనిత చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రజా వేదిక కూల్చివేత నుంచి విధ్వంస పాలన చేశారు. కానీ సీఎం చంద్రబాబు అభివృద్ధిపై దృష్టి పెట్టారు. అమరావతి కోసం రైతులు ఎన్నో త్యాగాలు చేశారు. అమరావతి కోసం గతంలో బస్ యాత్ర చేస్తే రాళ్ళ దాడి చేశారు. అమరావతిని మళ్లీ ప్రారంభించడం వెనక ఎంతో ఆవేదన శ్రమ ఉన్నాయి. రైతుల న్యాయ పోరాటం సహా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ గార్ల కృషి వల్ల అమరావతి పనులు రీ లాంచ్ అవుతున్నాయి. ఏపీలో ఒక పండగ వాతావరణంలో రాజధాని రీ లాంచ్ కార్యక్రమం జరుగుతోంది' అని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.

# పాక్ ఎయిర్‌లైన్లకు భారత గగనతలం మూసివేత..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడించినట్లు సమాచారం. ఒకవేళ దీనిపై భారత్ నిర్ణయం తీసుకుంటే.. అది పాక్ ఎయిర్‌లైన్లపై పెను ప్రభావం చూపించే అవకాశం ఉంది. పాక్ విమానాలు కౌలాలంపూర్ సహా మలేసియాలోని ఇతర నగరాలు, సింగపూర్, థాయ్‌లాండ్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే మన గగనతలాన్ని దాటాల్సిందే. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల మన విమానాలకు పాక్ తమ గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత ఎయిర్‌లైన్లు కూడా ప్రత్యామ్నాయ మార్గాల్లో విమానాలు నడుపుతున్నాయి. అయితే, ఈ నిర్ణయంతో ఆర్థికంగా మనకంటే పాక్‌కే ఎక్కువ నష్టం అని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాక్ గగనతలం మీదుగా వారానికి 800లకు పైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలు సాగించేవి. ఇందుకోసం ఓవర్‌ఫ్లైట్ ఫీజు కింద పాక్ రోజుకు 1,20,000 డాలర్లు వసూలుచేసింది. ఇప్పుడు ఆ మొత్తాన్ని దాయాది నష్టపోవాల్సిందే. 2019లో పుల్వామా ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో దాదాపు 5 నెలల పాటు పాక్ తమ గగనతలంలో భారత విమానాలపై ఆంక్షలు విధించింది. దీంతో అప్పట్లో ఆ దేశం 100 మిలియన్ డాలర్ల పైగా నష్టపోయినట్లు సమాచారం.

# ఎంతో కొంత వాటా ఇవ్వండి చాలు

(మొదటి పేజీ తరువాయి)

పునః ప్రారంభించింది. రిఫ్రిజరేటర్ ఉత్పత్తుల తయారీ ప్రధాన సంస్థల్లో ఒకటైన హయర్, తన భారత విభాగంలో ఎంచదగ్గ వాటాను విక్రయించనుంది. ఈ వాటా కొనుగోలు రేసులో రిలయన్స్ ఇండస్ట్రీస్ ముందంజలో ఉందని ఒక ఆంగ్ల వార్తా సంస్థ తెలిపింది. వినియోగదారు ఎలక్ట్రానిక్స్, అప్లయెన్సెస్ తయారీ వ్యాపారాన్ని స్థానికీకరించుకోవడమే ధ్యేయంగా ఆ చైనా కంపెనీ, 25-51% వాటాను విక్రయించాలనుకుంటోంది. 51% వాటా కొంటే, భారత కంపెనీయే అతిపెద్ద వాటాదారుగా మారుతుంది. ఈ కంపెనీ కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు సునీల్ మిత్తల్‌కు చెందిన భారతీ గ్రూప్ నుంచి పోటీ ఎదురవుతోంది.

### ఎంత వాటాకు అంగీకరించొచ్చు?

మన కంపెనీలతో కలిసి ఏర్పాటు చేసే ఎలక్ట్రానిక్స్ సంయుక్త సంస్థల్లో, చైనా కంపెనీల వాటాను 10 శాతానికి పరిమితం చేయొచ్చని అధికార వర్గాల సమాచారం. సాంకేతికత బదిలీ షరతుపైనే ఇది జరగొచ్చనీ చెబుతున్నారు. చైనీస్ బ్రాండ్లకు బదులు ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ తయారీ భాగస్వాములు/సరఫరా కంపెనీల వైపే మొగ్గుచూపవచ్చని అంటున్నారు. అయితే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్‌డీఐ) నిబంధనల విషయంలో ఎటువంటి సడలింపులూ భారత ప్రభుత్వం ఇవ్వబోదని సమాచారం.

# పాక్‌కు అనుకూలంగా మాట్లాడితే అక్కడికే వెళ్లిపోండి: పవన్‌కల్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

కోసం మాట్లాడకూడదని చెప్పారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా కావలికి చెందిన మధుసూదన్‌రావు కుటుంబానికి పార్టీ తరఫున రూ.50లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఉగ్రఘటనలో జనసేన ఓ కార్యకర్తను కోల్పోయిందని అన్నారు.

# తొలి సోలార్ నగరం అమరావతి

**ప్రధాని పర్యటనపై మంత్రి గొట్టిపాటి సమీక్ష**

**సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, వేదికపై తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, చిల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు**



**మంగళగిరి :** ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా అమరావతి చరిత్ర సృష్టించబోతోందని విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. వైకాపా హయాంలో విధ్వంసానికి గురైన అభివృద్ధిని తిరిగి పట్టాలెక్కించేందుకు ప్రధాని మోదీ చేతులమీదుగా మరోసారి కూటమి ప్రభుత్వం అమరావతి 2.0కి శ్రీకారం చుట్టనుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం మంగళగిరిలోని డాక్టర్ ఎంఎస్-ఎస్ భవన్‌లో ఆయన జనసేన, తెదేపా, భాజపా నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అమరావతి పనుల పునఃప్రారంభానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ వస్తున్నారని, పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రూ.లక్ష కోట్ల విలువైన పనులకు ప్రధాని శంకుస్థాపన చేస్తారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. జగన్‌రెడ్డి నిర్వాకంతో రూ.2 లక్షల కోట్ల విలువైన 130 పరిశ్రమలు, ప్రఖ్యాత వ్యాపార, విద్యాసంస్థలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయని, ఫలితంగా లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయారన్నారు. ఈ సందర్భంగా జన సమీకరణ, వాహనాల ఏర్పాటు వంటి అంశాలపై సూచనలు చేశారు.

# చందనోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## వివిధ విభాగాల అధికారుల సమక్షంలో డ్రై రన్



**విశాఖపట్టణం, ఏప్రిల్ 29 :** సింహాచలం శ్రీ వరహ లక్ష్మీనరసింహ స్వామివారి చందనోత్సవం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం ఉదయం పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, ఇతర డిప్యూటీ కలెక్టర్లు, సింహాచలం ఈవో, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ., ఇతర అధికారులతో కలిసి చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అక్కడ పరిస్థితులను గమనించి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏర్పాట్లను సమీక్షించే నిమిత్తం డ్రై రన్ నిర్వహించిన అధికారులు అక్కడ పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించారు. చందనోత్సవం రోజున ఏయే శాఖల అధికారుల ఎలాంటి చర్యలు తీసుకోవాలని అనే అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఏర్పరచుకున్నారు. కొన్ని అంశాలపై కలెక్టర్ ఆయా విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏపిముందుగా కొండ దిగువున కొత్త ఘాట్ రోడ్డులో, న్యూ గోశాల రోడ్లో, పాత గోశాల రోడ్లలో ఏర్పాట్లను పరిశీలించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కొండ దిగువున, హోల్డింగ్ పాయింట్లలో వేచి ఉండేందుకు అనువుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్కడ నుంచి కొండపైకి అధికారులతో పాటు చేరుకున్న కలెక్టర్ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను చూశారు. క్యూ లైన్లను, బారికేడ్లను, షామియానాలను, తాగునీరు, మజ్జిగ వితరణ కేంద్రాలను పరిశీలించారు. బస్ స్టాప్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్ల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు, దేవస్థానం అధికారులకు దిశానిర్దేశం చేశారు. టిక్కెట్లను జాగ్రత్తగా స్కాన్ చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రూ.300, రూన.1000, రూ.1500 క్యూ లైన్లలో వచ్చే భక్తులకు సూచనలు చేయాలని, ఎవరు ఎలా వెళ్లాలి అనే అంశాలపై తగినన్ని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అనువంశిక ధర్మకర్త దర్శనాలు, తితిదే దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై దేవాదాయ శాఖ అధికారులకు సూచనలు చేశారు. ఎండ వేడిమి నుంచి భక్తులు ఇబ్బంది పడకుండా ఎక్కడికక్కడ షామియానాలు ఏర్పాటు చేయాలని, షామియానాలు లేని చోట కింద కాళ్లు కాలకుండా వైట్ పెయింట్ వేయాలని సూచించారు. ఏఏదర్శనాల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా అనౌన్స్ చేయించాలని, విరివిగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. క్యూ లైన్లలో, హోల్టింగ్ ప్రాంతాల్లో తాగునీరు సమకూర్చాలని చెప్పారు. ఎక్కడికక్కడ వైద్య శిబిరాలు పెట్టాలని ఆదేశించారు. బయో టాయిలెట్లను తగినన్న ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ప్రధాన ద్వారం గూండా ఆలయంలోకి చేరుకున్న ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. రూ.1000, రూ.1500 టిక్కెట్ల భక్తులు ఆలయంలోకి చేరుకునే మార్గాలను పరిశీలించారు. నిజరూప దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. వేరుగా ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పోలీసు సిబ్బంది చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. దేవాదాయ, పోలీసు, రెవెన్యూ, జీవీఎంసీ, వైద్యారోగ్య తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# రాజ్యసభకు పాకా నామినేషన్ దాఖలు

(మొదటి పేజీ తరువాయి)

వీర్రాజు.. తదితర ఇతర నేతలు పాల్గొన్నారు.. నామినేషన్ వేసిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కూటమి రాజ్యసభ అభ్యర్థి పాకా సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు... బీజేపీతో తనకు ఉన్న అనుబంధాన్ని సీఎంకు వివరించారు.. కొద్దిసేపు తాజా రాజకీయ పరిణామాలపై వీరి మధ్య చర్చ జరిగింది.. ఈ సమావేశంలో, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.. రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో.. ఏపీ నుంచి రాజ్యసభకు ఖాళీ ఏర్పడింది.. ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయగా.. ఇవాళ్టితో నామినేషన్ దాఖలు గడువు ముగియనుంది.. ఇక, టీ-డీపీ, జనసేన, బీజేపీ కూటమి నుంచి రాజ్యసభ బరిలో నిలిచేది ఎవరు? అనే చర్చ సాగుతోన్న తరుణంలో.. టీ-డీపీ-జనసేన.. బీజేపీకి ఆ స్థానాన్ని వదిలేసింది.. దీంతో.. పార్టీతో సుదీర్ఘ కాలం పనిచేస్తూ వస్తున్న పాకా వెంకట సత్యనారాయణను బీజేపీ తమ అభ్యర్థిగా ప్రకటించడం.. ఈ రోజు నామినేషన్ వేయడం జరిగిపోయాయి.. 1980 నుండి నేటి వరకు భారతీయ జనతా పార్టీ క్రియాశీల కార్యకర్తగా, పట్టణ ప్రధాన కార్యదర్శిగా, పట్టణ,జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అనేక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి, భీమవరం మునిసిపల్ కౌన్సిలర్‌గా ప్రజల మన్ననలు పొంది, ఓబీసీ సంఘాల నాయకుడిగా బీసీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటు-పడుతూ, రాజ్యసభ ఉప ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగిన పాక వెంకట సత్యనారాయణ ఎన్నిక లాంఛనమే కానుంది..

# శరవేగంగా రాజధాని పర్యటన ఏర్పాట్లు

## మరోమారు అధికారులతో పరిశీలించిన నారాయణ



**అమరావతి, (విశాఖ సమాచారమ్ ):** ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లు శరవేగంగా పూర్తి కావస్తున్నాయి. చంద్రబాబు, మంత్రులు సమీక్షలు చేస్తూ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. అలాగేమంత్రుల కమిటీ కూడా ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో దాదాపు 90 శాతం పూర్తయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు. మిగిలిన పనులను బుధవారం నాటికి పూర్తిచేస్తామని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది. రాజధాని కోసం కేవలం 50 రోజుల్లో ఒక్క సమస్య కూడా లేకుండా రైతులు భూములు ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో రాజధాని కట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

## నర్సీపట్నం చెరువుల ఆక్రమణల గుర్తింపుకు అధికారుల సర్వే ప్రారంభం



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):–** నర్సీపట్నం మున్సిపాలిటీలోని పెద్ద బొడ్డేపల్లి మరియు బలిఘట్టం గ్రామాల్లో విస్తరించి ఉన్న పెద్ద బొడ్డేపల్లి చెరువు ఆక్రమణలు గుర్తించడానికి రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు మంగళవారం సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద బొడ్డేపల్లి సర్వేనెంబర్ 7లోనూ , మరియు బలిఘట్టం సర్వేనెంబర్ 1/2 లోనూ చెరువు ప్రాంతాన్ని సర్వే చేసి ఆక్రమణలు గుర్తించి చర్యలు తీసుకుంటామని నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణ తెలిపారు. కాగా మంగళవారం ప్రారంభమైన సర్వే కార్యక్రమాన్ని ఆర్డీవో వివి రమణ, నర్సీపట్నం తహసిల్దార్ ఎల్ రామారావు పరిశీలించి అధికారులకు తగిన సూచనలు అందించారు.

## వైఎస్ అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ పై విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు

**వివేకా హత్య కేసులో ముందస్తు బెయిల్ పై ఉన్న అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్ తదుపరి విచారణను జులై చివరకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు**



వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డికి మంజూరైన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ విచారణ జరిగింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అదనపు అఫిడవిట్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని అవినాశ్ రెడ్డి తరపు న్యాయవాదులు సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు.

ఈ అభ్యర్థనపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాతో కూడిన ధర్మాసనం సానుకూలంగా స్పందించింది. కౌంటర్ దాఖలుకు సమయం ఇస్తూ, తదుపరి విచారణను జులై చివరి వారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, అప్పటికి తన పదవీకాలం ముగియనున్నందున, ఈ కేసు విచారణను వేరొక ధర్మాసనానికి బదిలీ చేసే అవకాశం ఉందని జస్టిస్ ఖన్నా సూచనప్రాయంగా తెలిపారు.

విచారణ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తాజా దర్యాప్తు నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించింది. సీబీఐ అధికారి రాంసింగ్‌తో పాటు వివేకా కుమార్తె సునీతారెడ్డి, ఆమె భర్తపై గతంలో నమోదైన కేసు పూర్తిగా కక్షసాధింపు చర్య అని ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. ఇద్దరు పోలీసు అధికారులను అడ్డం పెట్టుకుని ఎంపీ అవినాశ్ రెడ్డే ఈ కేసును బనాయించారని ఆరోపించింది.

అవినాశ్ రెడ్డి బెయిల్‌పై బయట ఉంటే సాక్ష్యాలను తారుమారు చేయడం, సాక్షులను ప్రభావితం చేయడం లేదా బెదిరించడం వంటివి చేస్తారనడానికి ఈ ఘటనే నిదర్శనమని ప్రభుత్వం తరపు న్యాయవాదితో పాటు, సునీత తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదించారు. అందువల్ల అవినాశ్ రెడ్డి బెయిల్‌ను తక్షణమే రద్దు చేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలను నమోదు చేసుకున్న ధర్మాసనం, విచారణను వాయిదా వేసింది.

### డాక్యుమెంట్లు పోయినవి

విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం మాదవధార కాపురస్తులు పిన్నమరాజు వెంకటపతి రాజు భార్య పద్మావతి వద్ద 02.04.2025 న అనకాపల్లి జిల్లా, ఎస్.రాయవరం మండలం పెద్ద గుమ్ములూరు గ్రామ కాపురస్తులు బొడ్డా రాంబాబు భార్య కుమారి కొనుగోలు చేసిన సర్వే నెంబర్ 213 లో 244 చదరపు గజాలు స్థలం లే ఔట్ బిట్ నెంబర్ 17లో డాక్యుమెంట్ నెంబర్ 2204/ 06 గల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోయినది. ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు నుండి యలమంచిలి వెళ్తుండగా మార్గ మధ్యలో పోయినది.

పైన పేర్కొన్న డాక్యుమెంట్‌లు ఎవరికైనా దొరికినట్లయితే సంప్రదించాల్సిన చిరునామా :

**బొడ్డా కుమారి, బొడ్డావారి వీధి, పెదగుమ్ములూరు,**
**ఎస్.రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా - 531083.**
**సెల్ : 9618508433, 9533732333**

### పాస్‌పోర్టు పోయినది

నా పేరు బొడ్డు వనిత. నా పాస్‌పోర్టు నెంబరు బి8765663 జారీ చేయబడిన తేదీ. 3 జనవరి 2024 మరియు అంతిమ తేది. 2 జనవరి 2034 నేను సింహాచలం నుండి 2025 సంవత్సరం ఏప్రిల్ 8వ తేదీన (8-4-2025) సింహాచలం బస్‌స్టాండ్ నుండి ద్వారకానగర్ ఆర్టీసీ బస్‌స్టాండ్‌కు సిటీ బస్సులో వెళ్తుండగా పై నెంబరు కలిగిన పాస్‌పోర్టుతో ఉన్న నా పర్సు పడిపోయినది.

ఎవరికైనా దొరికినచో నా సెల్ నెంబరు : 9515970343కు గాని లేదా మరొక నెంబరు 8008269162 నెంబరుకు గాని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. లేదా నా చిరునామా బొడ్డు వనిత, 23-54/2, ఈస్ట్‌పాయింట్ కోలనీ 1, శ్రీనివాస నగర్, సింహాచలం, విశాఖపట్నం జిల్లా ఆంధ్రప్రదేశ్- 530028కి పంపగలరు.

## స్థిరాస్తి వ్యాపారి ఆత్మహత్య



**దేవరాపల్లి:** విశాఖకు చెందిన స్థిరాస్తి వ్యాపారి నడింపల్లి సత్యనారాయణరాజు (70) దేవరాపల్లి మండలం మామిడిపల్లిలోని రిసార్ట్సులో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే బలవన్మరణానికి పాల్పడుతున్నానంటూ రాసిన లేఖలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌ఛార్జి ఎస్సై ధనుంజయ్ తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖ నగరంలోని సీతమ్మధార ప్రాంతానికి చెందిన సత్యనారాయణరాజు నాలుగు దశాబ్దాలుగా స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నారు. దేవరాపల్లి మండలం మామిడిపల్లిలోని రిసార్ట్సుకు అప్పుడప్పుడు వచ్చి ఒకరోజు ఉండి వెళ్లే వారు. . సోమవారం ఉదయం 6 గంటల సమయంలో రిసార్ట్స్ మేనేజర్ శివ నిద్రలేచి చూడగా గది బయట ఊయల కొక్కేనికి తాడుతో ఉరేసుకుని సత్యనారాయణరాజు కనిపించారు. వెంటనే పోలీసులతోపాటు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. హెడ్‌కానిస్టేబుల్ బి.ప్రకాశరావు అక్కడకు చేరుకుని గదిని నిశితంగా పరిశీలించారు. ఆత్మహత్యకు ముందు మనోవేదనతోపాటు రావాల్సిన, చెల్లించాల్సిన బకాయిలను ప్రస్తావిస్తూ ఆరుగురికి వేర్వేరుగా రాసిన లేఖలను స్వాధీనం చేసుకున్నారు. పిరికితనంతో ఆత్మహత్యకు పాల్పడుతున్నానంటూ లేఖల్లో పేర్కొన్నారు. రిసార్ట్సుకు వచ్చిన ప్రతిసారీ తీవ్రంగా మదన పడుతూ విలపించే వారని సిబ్బంది పోలీసులకు తెలిపారు. సత్యనారాయణరాజుకు భార్య విజయలక్ష్మి, కుమారుడు సాయి చైతన్యవర్మ ఉన్నారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు ఇన్‌ఛార్జి ఎస్సై ధనుంజయ్ చెప్పారు.

## పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటానికి 211 రోజులు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ అపాలని 211వ రోజు నిరసన దీక్షలో పోర్టు యూనియన్ నాయకులు (సిఐటియు) కె.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు బి. పద్మ, వై. సత్యవతి మాట్లాడుతూ ఈ పోరాటానికి సంఘీభావం తెలపడం జరిగింది.

హాస్పిటల్ ప్రైవేటీకరణ పై రాష్ట్ర లో ఉన్న టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం కూడా స్పందించాలి. 210 రోజులు అవుతున్నా హాస్పిటల్ ప్రైవేటుపరం పై స్పందించాలని కోరుతున్నాం.

హాస్పిటల్ టెండర్‌కు వచ్చిన వారిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణ నిర్ణయం అనైతికమని, హాస్పిటల్ అభివృద్ధి కార్మికుల కృషితోనే సాధ్యమైందని, సుమారు 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేట్ వారికి అప్పగించడం అనర్థమని తెలిపారు. విశాఖపట్నం పోర్టు విశాఖ అభివృద్ధికి కీలకమని, ప్రతీ ఏటా మున్సిపాలిటీకి సగటున 65 కోట్ల రూపాయలు పన్నులు కడుతున్న పోర్టును ప్రైవేట్ వారికి ఇచ్చి ధారాదాతత్వం చేయడం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తుందని అన్నారు.

టెండర్ మే5 కి వాయిదా వేయడం కాదు పూర్తిగా టెండర్లు రద్దు చేయాలి. ఈ వాయిదాలు వేయడం కూడా కార్మిక వర్గ పోరాట ఫలితమే.

పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ, ప్రైవేటీకరణపై తీసుకున్న నిర్ణయం అన్యాయమని, ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ కొనసాగితే, కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోర్టు యూనియన్ నాయకులు జక్కా సత్యనారాయణ, సీనియర్ నాయకులు స్వతంత్ర కుమార్,ఐద్వా నాయకులు బొట్టా. ఈశ్వరమ్మ, కె.అనురాధ,కె. పార్వతి, కె.జనార్ధనమ్మ, కె. సంతోషం, జి. మణి, లీలావతి, వి. లక్ష్మి, ఎస్. విజయలక్ష్మి, వి. ప్రభావతి, Ch. సుమిత్ర ఓ. విజయ,ఆర్. భవాని తదితరులు పాల్గొన్నారు.

## నూతన మేయర్ విశాఖను ప్రగతి పథంలో పరుగులు పెట్టించాలి!

### తూర్పు టీడీపి యువ నాయకుడు నరేంద్ర

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** విశాఖ మహా నగరానికి నూతనంగా ఎన్నికైన మేయర్ పీలా శ్రీనివాస రావు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిమతానికి అనుగుణంగా విశాఖపట్నాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించాలని విశాఖ పట్నం తూర్పు నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు చిన్నపిల్లి నరేంద్ర రెడ్డి ఆకాంక్షించారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు ను ఆయన బుధవారం కలిసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక రంగానికి జీవనాడి వంటి విశాఖ నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా



శ్రమిస్తున్నారని, ఇటువంటి కీలక తరుణంలో విశాఖ నగరానికి నూతన మేయర్ గా ఎన్నికవడం ఒక మంచి అవకాశం అని అన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకుని విశాఖ నగర ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసేలా మంచి పరిపాలన అందించి నగర అభివృద్ధిని పరుగులు పెట్టించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి కృషితో రానున్న రోజుల్లో గూగుల్, టీసీఎస్ వంటి అత్యున్నత ఐటీ సంస్థలు విశాఖనగరంలో కొలువు దీర నున్నాయని, వాటి స్థాపనకు, తద్వారా నగర యువత ఉపాధి అవకాశాలు మెరుగు పడేందుకు జీవీఎంసీ తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని ఆయన నూతన మేయర్ ను కోరారు.

## చందనోత్సవములో పారిశుద్ధ్యం, తాగునీరు పై ప్రత్యేక దృష్టి సారించండి

### భక్తుల సౌకర్యార్థం 193 పాయింట్లలో తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక టాయిలెట్లు, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు : నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్య నిర్వహణ , తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటు తదితర అవసరమగు ఏర్పాటును సక్రమంగా జరిగేటట్లు చూడాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఏప్రిల్ 30 బుధవారం జరిగే సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా జీవీఎంసీ అధికారులతో కలిసి సింహాచలం కొండపై జీవీఎంసీ చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ చందనోత్సవం సందర్భంగా లక్షలాదిమంది భక్తులు శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుంటారని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవీఎంసీ తాగునీరు, పారిశుద్ధ్యం మొదలైన ఏర్పాట్లు చేయడమైనదని తెలిపారు. 8వ జోన్ 98 వార్డు పరిధిలోని దేవస్థానం పరిసర ప్రాంతాలైన 9చోట్ల రాజగోపురం ,పి ఆర్ ఓ ఆఫీస్, అన్నదానం ,తొలి పావంచ మార్గం, అడివివరం కూడలి వరకు పారిశుధ్య పనులు నిర్వహించుటకు 1350 మంది పారిశుద్ధ్య కార్మికులు ఏప్రిల్ 29వ తేదీ నుండి మే 1వ తేదీ వరకు మూడు రోజులలో ఆరు షిఫ్టుల ద్వారా సేవలు అందిస్తారని అలాగే అన్ని ప్రాంతాలలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయం వార్డు శానిటరీ కార్యదర్శులు, శానిటరీ సూపర్వైజర్లు దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తారని తెలిపారు. భక్తులకు తాగునీరు అందించే సిబ్బంది డ్రెస్ కోడ్ తో మంచి సేవలు అందించాలని, సిబ్బంది సక్రమంగా పని చేసేందుకు ముగ్గురు పర్యవేక్షకులను ఏర్పాటు చేయాలని అలాగే వారిపై ఒక కంట్రోలింగ్ ఆఫీసర్ను ఉన్న పర్యవేక్షకులకు అదనంగా ఏర్పాటు చేయాలని, ఈ పర్యవేక్షణకు ప్రత్యేకంగా అధికారులకు అదనపు వైర్లెస్ సెట్ లను సమకూర్చాలని, అలాగే సింహాచలం కొండపై తాగునీరు కొరకు ఇబ్బంది లేకుండా అదనంగా ఆరు నీటి ట్యాంకర్ల ను స్టాండ్ బై ఉండేటట్లు ఏర్పాటు చేయాలని ప్రధాన ఇంజనీర్ పి శివప్రసాద్ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ లను మేయర్ ఆదేశించారు. చందనోత్సవం సందర్భంగా ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా 193 పాయింట్లలో 20 లీటర్లు చొప్పున 5600 వాటర్ కేన్లను ఏర్పాటు చేయడంతో పాటు 56 వేలు అర లీటర్ వాటర్ బోటల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. 21 ప్రాంతాలలో 401 తాత్కాలిక టాయిలెట్లు, 5 మొబైల్ టాయిలెట్లు,5 డంపర్ బిన్లు 20 కంపాక్టర్ బిన్నులు 60 లీటర్ల తో ఉన్న 130 బిన్నులు మరియు భక్తుల ఆరోగ్యరీత్యా వారికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులోకి ఉంచామని మేయర్ తెలిపారు. సింహాచలం పరిసర ప్రాంతాలలో దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయడం జరుగుతుందని మేయర్ తెలిపారు. అనంతరం సేవలకు సిద్ధంగా ఉన్న జీవీఎంసీ ఏర్పాటు చేసిన సిబ్బందితో మాట్లాడుతూ సేవలులో అలసత్వం వహించకుండా వారు అందించే సేవ భక్తి మార్గంగా ఉండాలంటూ సూచిస్తూ, వారికి అవసరమగు వాటిని ఏర్పాటు చేయాలని , ఈ చందన సు కార్యక్రమంలో జీవీఎంసీ చేస్తున్న ఏర్పాటు ఇబ్బందులు లేకుండా ప్రజల సౌకర్యార్థం చేస్తున్న సేవలను నిత్యం పర్యవేక్షణ అధికారులు పర్యవేక్షిస్తూ తగిన ఏర్పాట్లను చేయాలని ప్రధాన వైద్యాధికారికి , ఇతర అధికారులకు మేయర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ టి శివ ప్రసాద్ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్లు కనకమహాలక్ష్మి, బి.రాము, డిసిఆర్ ఎస్ .శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, కేవీఎన్ రవి,, కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీధర్, శాంతిరాజ్, మురళీకృష్ణ, ఏసీపి శాస్త్రి , అందరు సహాయక వైద్యాధికారులు , 98వ వార్డు కార్పొరేటర్ వరాహ నరసింహం తదితరులు పాల్గొన్నారు

## యద్దేచ్ఛ గా రాజాం వై జంక్షన్ లో కొనసాగుతున్న ఆక్రమణల పరంపర ..!!

**● వాణిజ్య కేంద్రాలుగా ప్రభుత్వ భవనాలు.!! ● ప్రభుత్వ హెచ్చరిక బోర్డును మాయం చేసి నిర్మాణాలు..!! ● ప్రభుత్వ హెచ్చరిక బోర్డు మాయం.. చర్యలు శూన్యం.. ● కన్నెత్తి చూడని రెవిన్యూ అధికార యంత్రాంగం..!! ● ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ప్రజాసంఘాల డిమాండ్...**





**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):** మండలంలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూమిగా వాణిజ్య కేంద్రమైన అనకాపల్లికి ముఖద్వారమైన రాజాం వై జంక్షన్లో ఉన్నటువంటి గౌతమి వాణి చెరువు సర్వే నెంబర్ 127, 130 లో గల గట్టు పూర్తిగా అక్రమ నిర్మాణాలకు నిలయముగా మారింది.

దీనిపై పలు దపాలుగా పత్రికా కథనాలతో పాటు గ్రామానికి చెందిన వై. సూర్యనారాయణ అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అటు రెవెన్యూ యంత్రాంగం కానీ ఇరిగేషన్ శాఖ సిబ్బంది గానీ సరైన చర్యలు తీసుకోకపోవడం వలన అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతుంది. ప్రముఖ దినపత్రికల లలో వచ్చిన వార్తా కథనాలు అనుసరించి గత కొన్ని నెలల క్రితం చెరువుగట్టు పై రెవెన్యూ శాఖ సిబ్బంది ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ దానిని ఆక్రమణదారుడు పీకి పక్కన పడేసి దర్జాగా నిర్మాణాలు చేసినప్పటికీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వలన దర్జాగా నిర్మాణం చేపట్టి వాణిజ్య కార్యకలాపాలు చేస్తున్నప్ప టికీ అదే మార్గం ద్వారా నిత్యం ప్రయాణం చేసే అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది.

గతంలో చెరువుగట్టు లోపలికి వెళ్లడానికి కాలువ ఉండేదని వెళ్లే దారిలో బైక్ మెకానిక్ షాపులు ఏర్పాటు చేయడంతో పూర్తిగా దారి మూసుకుపోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్రమ నిర్మాణాలు విషయం అటు ఉంచితే ప్రయాణికులు బస్సులు కొరకు వేచి ఉండడానికి ఏర్పాటుచేసిన బస్సు స్టాప్ లో, గతంలో మార్కెట్ కమిటీ వారు ఏర్పాటుచేసిన సముదాయాలు అక్రమార్కుల చెరలో పడి నేడు అవి వాణిజ్య కేంద్రాలుగా దర్శనమిస్తున్నాయి. ఇకనైనా ప్రభుత్వ జిల్లా కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి, తహసీల్దార్ తదితర యంత్రాంగం స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## విద్యుత్తు తీగల దొంగల ముఠా అరెస్ట్



**పాయకరావుపేట:** విద్యుత్తు తీగను తాకాలనే ఆలోచనకే వణికిపోతుంటాం. అలాంటిది కొన్నేళ్లగా ఈ తీగలను దొంగిలిస్తూ పోలీసుల కంటికి కునుకులేకుండా చేస్తున్న అంతర్ జిల్లా నేరస్థులను అనకాపల్లి జిల్లా పాయకరావుపేట పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి రూ. 8 లక్షల విలువ జేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పేట పోలీసుస్టేషన్‌లో సోమవారం నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు వీరికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈనెల 16న పాయకరావుపేట పరిధిలోని దొరనగర్ లేఅవుట్‌లో తీగలను తస్కరించినట్లు ఫిర్యాదు అందింది. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు సీసీ పుటేజీల నుంచి సమాచారం సేకరించి నేరస్థులను గుర్తించారు. రాజగోపాలపురానికి చెందిన మంగి సుధాకర్‌రెడ్డి విజయనగరం జిల్లాలోని కొత్తవలసలో పాత ఇనుప సామగ్రి కొనుగోలు దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. దీంతోపాటు ఆయన ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకుని విద్యుత్తు తీగల చోరీలు చేస్తున్నాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం రంగానిగుడకు చెందిన కొర్రా రాజు, జి.కార్తిక్, జన్ని కిరణ్‌తోపాటు మరో ఇద్దరు కలిసి చోరీ చేయాల్సిన ప్రాంతాన్ని ముందుగా ఎంచుకుని రెక్కీ నిర్వహించేవారు. ఇద్దరు స్తంభాల పైకి ఎక్కి కట్టర్ సాయంతో తీగలను కత్తిరించేవారు. మిగతా వారు వీటిని చుట్టి గోనెసంచుల్లో వేసి కారులోకి చేర్చేవారు. నిందితులను సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి ఆరుగురిని అరెస్టు చేశామని డీఎస్పీ వెల్లడించారు. వీరి వద్ద నుంచి సుమారు రూ. 8 లక్షల విలువజేసే తీగలు, రూ. 84 వేల నగదు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. నిందితులను సకాలంలో అదుపులోకి తీసుకోవడంలో కానిస్టేబుల్ సతీష్, హోంగార్డు మదీనా చాకచక్యంగా వ్యవహరించారని ప్రకటించారు. సీఐ అప్పన్న, ఎస్సై పురుషోత్తం పాల్గొన్నారు.

### జనరల్ క్లాస్ కోచ్‌లతో రైళ్ల పెంపుదల

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** వేసవి కాలంలో ప్రయాణీకులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి, తూర్పు కోస్ట్ రైల్వే క్రింద వివరించిన విధంగా రైళ్లకు అదనపు కోచ్‌లను జత చేయాలని నిర్ణయించింది.

1. రైలు నెం. 58506 విశాఖపట్నం – గుణుపూర్ ప్యాసింజర్ ఎక్స్‌ప్రెస్‌కు 01.05.2025 నుండి 31.05.2025 వరకు ఒక (01) స్లీపర్ క్లాస్ కోచ్‌ను పెంచనున్నారు.

2. రైలు నెం. 58505 గుణుపూర్ – విశాఖపట్నం ప్యాసింజర్ ఎక్స్‌ప్రెస్‌కు 01.05.2025 నుండి 31.05.2025 వరకు ఒక (01) స్లీపర్ క్లాస్ కోచ్‌ను పెంచనున్నారు.

3. రైలు నెం. 58504 విశాఖపట్నం – భవానీపట్న ప్యాసింజర్ ఎక్స్‌ప్రెస్‌కు 01.05.2025 నుండి 31.05.2025 వరకు ఒక (01) జనరల్ సీటింగ్ కోచ్‌ను జోడించనున్నారు.

4. రైలు నంబర్ 58503 భవానీపట్న – విశాఖపట్నం ప్యాసింజర్ ఎక్స్‌ప్రెస్‌కు 01.05.2025 నుండి 31.05.2025 వరకు ఒక (01) జనరల్ సీటింగ్ కోచ్‌ను పెంచుతారు.

2nd pages11.qxd 4/29/2025 9:10 PM Page 4



విశాఖ సమాచారమ్

బుధవారం 30-4-2025

## విమాన యానం మరింత భా(దూ)రం

భారత విమానాలకు పాకిస్థాన్ తమ గగనతలాన్ని మూసివేయడంతో విమానయాన రంగంపై, ముఖ్యంగా ఉత్తర భారతదేశం నుంచి పశ్చిమ దేశాలకు వెళ్లే సర్వీసులపై తీవ్ర ప్రభావం పడింది. ప్రయాణ దూరం, సమయం గణనీయంగా పెరగనుండటంతో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) విమానయాన సంస్థలకు, ప్రయాణికుల సౌకర్యార్థం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. పాక్ గగనతలం అందుబాటులో లేకపోవడంతో, విమానాలు ప్రత్యామ్నాయ, సుదీర్ఘ మార్గాల్లో ప్రయాణించాల్సి వస్తోంది. దీనివల్ల ప్రయాణ సమయం పెరగడమే కాకుండా, ఇంధనం నింపుకోవడానికి లేదా విమాన సిబ్బందిని మార్చడానికి మార్గమధ్యంలో సాంకేతిక విరామం (టెక్నికల్ స్టాప్) తీసుకోవాల్సిన అవసరం ఏర్పడవచ్చని డీజీసీఏ హెచ్చరించింది. ఇలాంటి సమయాల్లో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడాలని, పెరిగిన ప్రయాణ సమయానికి అనుగుణంగా విమానాల్లో అదనపు ఆహారం, పానీయాలు, నీటిని అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. అత్యవసర వైద్య సదుపాయాలు, సిబ్బంది అప్రమత్తతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించింది.

ప్రస్తుతం ఢిల్లీ, అమృత్‌సర్ వంటి ఉత్తర భారత నగరాల నుంచి యూఏఈ, యూరప్, యూకే, ఉత్తర అమెరికా వెళ్లే ఎయిర్ ఇండియా, ఇండిగో, స్పైస్‌జెట్ విమానాలపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. విమానాలు ఇకపై ముంబై, అహ్మదాబాద్ మీదుగా అరేబియా సముద్రంపై నుంచి మస్కట్ వైపు మళ్లి వెళ్లాల్సి ఉంటుంది. ఈ మార్గంలో బలమైన ఎదురుగాలులు ఉంటాయని, ఇది ప్రయాణ సమయాన్ని మరింత పెంచుతుందని పైలట్లు చెబుతున్నారు. ఈ పరిణామం విమానయాన సంస్థలకు నిర్వహణ ఖర్చులను పెంచుతుంది. ఇంధన వినియోగం, అదనపు ల్యాండింగ్ ఛార్జీలు, సిబ్బంది ఖర్చులు పెరుగుతాయి. ముఖ్యంగా సుదూర సర్వీసులు నడిపే ఎయిర్ ఇండియాపై ఆర్థిక భారం అధికంగా ఉంటుంది. పెరిగిన దూరం కారణంగా ఇండిగో కొన్ని అంతర్జాతీయ సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ అదనపు ఖర్చుల భారం చివరికి టికెట్ ధరలపై పడే అవకాశం ఉందని, కొత్త బుకింగ్‌లపై ధరలు 30-40 శాతం వరకు పెరగవచ్చని అంచనా. ప్రయాణ సమయం పెరగడం, మార్గమధ్యంలో ఆగడం వల్ల కనెక్టింగ్ ఫ్లైట్లను కోల్పోయే ప్రయాణికుల విషయంలో స్పష్టమైన విధానాన్ని అనుసరించాలని, నిర్దిష్ట సమయం మించి ఆలస్యమైతే పరిహారం అందించే ఏర్పాట్లు చేయాలని డీజీసీఏ విమానయాన సంస్థలకు సూచించింది. 2019లో బాలాకోట్ దాడుల అనంతరం పాక్ గగనతలం మూసివేసినప్పుడు భారత విమానయాన సంస్థలు సుమారు రూ. 700 కోట్లు నష్టపోయిన నేపథ్యంలో, ప్రస్తుత పరిస్థితి కూడా ఆర్థికంగా సవాలుగా మారనుంది.

### పంచాంగం

బుధవారం 30-4-2025
శ్రీ విశ్వావసు నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, వసంత రుతువు
వైశాఖ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. తదియ ప. 2.13 |
| నక్షత్రం | : రోహిణి సా. 4.18 |
| వర్జ్యం | : ప. 9.10 ల 10.36 |

## మీ కలాన్ని సంధించండి


కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
**vspnews4@gmail.com**
**వాట్సాప్ నంబర్ : 9100986585.**

# హిందీ సాహిత్యంలో వైవిధ్య కవి

సాధారణ వ్యక్తిత్వం మానవీయ సాహిత్యం, సింపుల్ లైఫ్ గ్రేట్ వర్క్, ప్రచారం లేని నిరాడంబరుడు, ప్రముఖ హిందీ కవి వినోద్ కుమార్ శుక్లా. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. గొప్ప కవి, నవలాకారుడు, కథా రచయిత కూడా. మాయా రియలిజమ్‌కు దరిదాపుల ఉండే శుక్లా శైలి దేశవ్యాప్తంగా ప్రశంసలు, ఆదరణ పొందడం గొప్ప విశేషం. అది ఆయన కృషికి దక్కిన అరుదైన ఘన విజయం.

1937 జనవరి 1న రాజనందగావ్‌లో జన్మించిన వి. కే. శుక్లా తన 88వ యేట భారతీయ సాహిత్యంలో అతున్నత పురస్కారమైన జ్ఞానపీఠ్‌ను 2024లో అందుకున్న 59వ సాహిత్యకారుడు. ఆయన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుండి జ్ఞానపీఠాన్ని అందుకున్న మొదటి కవిగా, హిందీ సాహిత్యంలో ఈ పురస్కారాన్ని అందుకున్న 12వ హిందీ సాహిత్యవేత్తగా చరిత్రలో నిలిచారు. వి.కే. రచనల్లో ఏ ఆర్భాటం, ప్రచారానికి తావులేదు. అవి నిరాడంబరుని కవితల్లో రచనల్లో వాస్తవానికి బింబ ప్రతిబింబాలు, అది సూటిగా సున్నితంగా సాదా సీదాగా సాగే సృజన. అంతర్లీన తాత్వికతలో గొప్ప అనుభవం. ఘన సాంద్ర అనుభూతుల అల్లిక



ఒకింత ప్రత్యేకత స్పర్శతో పాఠకులను పలకరించడం ఆయన సృజనలకు గొప్ప వరమే.

**1971 నుంచి కవిత్వ రచన**

వినోద్ కుమార్ శుక్లా 'లగ్భాగ్ జై హింద్' మొదటి కవితా సంకలనం 1971లో అచ్చయింది. 1981లో ప్రకాశన్ ప్రచురించింది 'వహ ఆద్మీ చలా గయా నయా గరం కోట్ పెహన్ కర్ విచార్ కీ తారా' ఆయన రెండవ కవితా సంపుటి. 1979లో ఆయన తొలి నవల నౌకర్ కీ షర్ట్' (పనివాడి కమీజ్)ను ప్రకాశన్ పబ్లిషర్ ప్రచురించారు. 'పేడ్ పర్ కమ్రా'( చెట్టు పైన గది ) చిన్న కథల సంకలనం 1988లో వచ్చింది. 1992లో 'సబ్ కుచ్ హెూనా బచ్ రహేగా' (ఉన్నదంతా మిగిలే ఉంటుంది) కవిత్వ సంపుటి వచ్చింది.

**సినిమాలుగా మారిన నవలలు..**

1994లో ఆగ్రాలోని నిరాలా శ్రీ జ్ఞానపీఠ్‌లో గెస్టు సాహిత్యకారుడుగా చేరిన వీకే 1996 దాకా పనిచేశారు. అప్పుడు 'లిఖేతో దేఖింగే'(రాసినచో చూడవచ్చు), 'ఏక్ దీవార్ మే ఏక్ కిర్ కీ రహతీ థీ (ఒక గోడలో ఒక కిటికీ ఉండేది) అనే రెండు నవలలు రాశారు. అందులో 'ఏక్ దీవార్ మే ఏక్ కిర్ కీ రహతీ థీ' నవలను ప్రొ. సత్తి ఖన్నా, డ్యూక్ యూనివర్సిటీ ఆంగ్లంలోకి అనువదించారు. వినోద్ కుమార్ శుక్లా ఆధునిక హిందీ రచయిత. ఆయన రచనలలో నౌకర్ కి కమీజ్ నవల మణి కౌల్ పేరుతో చలనచిత్రంగా రూపొందించబడింది, దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతి థీ (ఎ విండో లివ్ ఇన్ ఎ వాల్), ఇది 1999లో ఉత్తమ హిందీ రచనకు సాహిత్య అకాడమీ అవార్డును గెలుచుకుంది. ఈ నవలను రంగస్థల దర్శకుడు మోహన్ మహర్షి రంగస్థల నాటకంగా రూపొందించాడు. ఆయన రాసిన 'హతషా సే ఏక్ వ్యక్తి బైట్ గయా'ను 2015లో ఢిల్లీలోని రచయిత అనిల్ కత్యాల్ ఆంగ్లీకరణ చేశాడు. శుక్లా పట్నంలో వీధులెంట తిరిగేవారు. అక్కడ ఆయనకు ప్రజలు, ప్రజా సమస్యలు, బాధలు కనిపించేవి అన్నీ ఆయన రచనలకు దోహదపడే వస్తువులుగా ఉండేవి. వాటిని తన సృజనలో అల్లుకోవడంతో ఆయన జన సామాన్య రచయితగా, మానవీయ కవిగా మనకు కన్పిస్తారు. అదే ఆయన రచనా శైలి. అందరినీ మెప్పించే మాయా వాస్తవికత.

**జ్ఞాన పీఠ్ అవార్డు గ్రహీత**

2024లో ఆయన విస్తృతమైన హిందీ సాహిత్య సేవకు జ్ఞాన పీఠ్ అవార్డు వచ్చింది. ప్రతిభావంతులందరూ గొప్పవారు కాదు. అలాగే గొప్పవారందరూ ప్రతిభావంతులు కాలేరు. ఇది సాహిత్య లోకానికి అతికినట్లుగా ఉంది. ప్రజలు కేంద్రంగా రాసే రచనలే ఎల్లకాలం నిలుస్తాయి. అందులోనూ మానవీయ కోణంలో రాసేవి గొప్పగా రాణిస్తాయి. కొన్ని తాత్కాలిక ఆనందం కలిగించొచ్చు, అవార్డులూ అందుకోవచ్చు కానీ కాల పరీక్షకు తట్టుకొని ఎంతకాలం నిలుస్తాయన్నదే నేటి శేష ప్రశ్న. ఏదేమైనా వి.కే శుక్లా కలం జాలువారే రచనల్లో విలక్షణ శైలి, గొప్ప అంతర్లీన తాత్వికత, మానవీయ కోణం ఎందరికో స్ఫూర్తి నిస్తుంది. అదొక్కటే ఆయనకు జ్ఞానపీఠాన్ని మించిన అవార్డు, చెక్కుచెదరని ప్రజల రివార్డ్.

**డా.టి.రాధా కృష్ణమాచార్యులు**
**98493 05871**

# మనోవాక్కాయ శుద్ధి మార్గం చెప్పిన పతంజలి

**యోగేన్ చిత్తస్య పదేన్ వాచాం మలం శరీరస్య చ వైద్యేన్ ।**
**యోత్వాకరోత్తం ప్రవరం మునీనాం పతంజలిం ప్రజ్ఞాలిరానతోస్మి ॥**

యోగా ద్వారా మనస్సులోని కల్మషాలను, వ్యాకరణం ద్వారా వాక్చాతుర్యాన్ని,వైద్యం ద్వారా శరీర కల్మషాలను తొలగించిన రుషి పతంజలికి నమస్కారం.చిత్తశుద్ధికోసం యోగా శాస్త్రం,వాక్ శుద్ధి కోసం వ్యాకరణశాస్త్రం,కాయ (శరీరం)శుద్ధి కోసం ఆయుర్వేదం ఇచ్చిమానవులకు మనోవాక్కాయ శుద్ధి చేసి పతంజలి ఎంతో మేలు చేసారు.ఈ పై శ్లోకం 11వ శతాబ్దంలో భోజమహారాజు యోగ సూత్రాలపై రాసిన వ్యాఖ్యానం "రాజ మార్తాండ"లో రాసారు.

యోగసూత్రాలు, సంస్కృత వ్యాకరణం పై మహాభాష్యం,వైద్యంపై పతంజలితంత్ర రుషి పతంజలి రాసారు. మూడు రాసిన వాడు ఒకరే అనే విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.కొందరు ఒకే పేరు కలిగిన వేరువేరు వ్యక్తులు అనే అభిప్రాయం ఉంది.పాతాంజల యోగశాస్త్రం రచన క్రీ.పూ లో చేసారని చరిత్రకారులు భావిస్తున్నారు.ఆయనకాలం క్రీ.పూ.2నుంచి 4 శతాబ్దంగా భావిస్తున్నారు.యోగ సూత్రాలు సాంఖ్య,బౌద్ధ,పాత సన్యాసి సంప్రదాయాలు నుంచి వచ్చాయని భావిస్తున్నారు. మహాభాష్య,యోగ సూత్రాలు విషయపరంగా పూర్తి భిన్నంగా ఉంటాయి. యోగసూత్రాలు అష్టాంగ యోగ పై ఆధారపడి ఉంది. అవియమ, నియమం, ఆసనం, ప్రాణాయామం,ప్రత్యాహార,ధారణ,ధ్యానం,సమాధి మార్గాలు.యోగరత్నాకర,యోగరత్న సముచ్ఛయ, పదార్థం విజ్ఞాన సంస్కృత గ్రంథాలలో పతంజలిని వైద్య అధికారంగా పిలుస్తారు. ఆరోగ్య సూత్రాలే పతంజలి యోగా సూత్రాలంటారు.196 యోగ సూత్రాలుగా విభజించారు. దీన్ని నాలుగు భాగాలుగా చేసి సమాధి,సాధన,విభూతి,కైవల్యంగా విభజించారు. మనసు, స్పృహ,చైతన్యం గూర్చి ముఖ్య సమాచారం ఇచ్చారు. భోజుడు 5 వ శతాబ్దానికి చెందిన భర్తృహరి పద్యంతో ప్రభావితం అయి ఉండవచ్చు.10 శతాబ్దానికి ముందు ఏ సంస్కృత గ్రంథం యోగా,వ్యాకరణ,వైద్యం గ్రంథాలు ఒకే పతంజలి రాసాడని పేర్కొనలేదు. తమిళనాడు లోని తిరుపత్తూరులోని బ్రహ్మపుత్ర ఈశ్వర ఆలయంలో పతంజలి ధ్యానసమాధి పొందారని చెబుతారు.ఇప్పటికీ ఈ ఆలయంలో ఆయన జీవ సమాధిని చూడవచ్చు.పాణిని వ్యాకరణానికి పతంజలి రాసిన మహాభాష్యం మౌర్య కాలం నుంచి చారిత్రిక సంఘటనలకు సాక్షిగా, పురాతన భారతీయ సాహిత్యంలో ఆయన ప్రస్తావన కనిపిస్తాయి. క్రీ.పూ. 10వ శతాబ్ద తమిళ శైవ సిద్ధాంతం సంప్రదాయం ప్రకారం,పతంజలి మరో ఏడుగురు శిష్యులతో గొప్ప యోగాచార్యుడు నందీశ్వరుడు నుంచి యోగా నేర్చుకున్నానని, తిరుమలర్ తిరుమందిరం లో పేర్కొన్నారు. రామేశ్వరం శివాలయంలో ఆయన సమాధి ఉందని చెబుతారు.తమిళ 18 మంది సిద్ధుల్లో పతంజలి ఒకరిని భావిస్తారు. పతంజలి లక్ష్యాలు అతి భౌతిక మైనవి. యోగసూత్రాలు,,మహాభాష్యాల మధ్య ఏకీకృత ఇతివృత్తాలతో బలమైన అతిభౌతికవంపు ఒకటని విమర్శకులు భావిస్తున్నారు. సాక్షాత్తు ఆదిశేషుని అవతారం గా పురాణాలు భావిస్తాయి.శివుని తాండవం చూడాలనే కోరికతో విష్ణువును అడిగాడు. సమయం వచ్చినప్పుడు జరుగుతుందని ఆయన తెలిపాడు. ఒక కన్య గోనిక సంతానం కోసం సూర్యుని గూర్చి తపస్సు చేసింది.ఆమె దోసిట్లో పాము రూపంలో ఆదిశేషుడు పైనుంచి పడ్డాడు. అమె అంజలి లో పడ్డాడు కావున ఆయనకు పతంజలి అని పేరు వచ్చింది. తల్లిదగ్గర పెరిగి చిదంబరంలో నటరాజ నృత్యం చూడాలని వెళ్ళాడు. వాయిద్యాలు నంది,భృంగి వాయిస్తుండగా శివుడు ఆనందతాండవం చేస్తున్నాడు. పతంజలి తానూ వాయిద్యం వాయించాలనుకున్నాడు. పాము ఆకారంలో ఉన్న పతంజలిని చూసి నవ్వి కాళ్లు,చేతులులేని నీవు వాయించ లేవు కదా అన్నారు.అంత పతంజలి నోరు ఉందికదా అని నటరాజ నవకం అనే తొమ్మిది శ్లోకాలు ఢమరుకం శబ్దం వచ్చేలా పాడాడు.దానికి పరమేశ్వరుడు పొంగిపోయి,నాతో పాటు నాట్యం చేద్దు గాని రా అంటూ పామును కాలికి చుట్టుకున్నాడు. శివుడితో పాటు పతంజలి ఆనందంగా నాట్యం చేసాడు.యోగ సూత్రాలు రాసిన పతంజలియే పరమేశ్వరుని పాదాల వద్ద ఉన్నాడు.యోగ సూత్రాలు నేర్పిస్తానని పతంజలి తన వేయిమంది శిష్యులను పిలిచాడు. వేయినాలుకలు గల ఆదిశేషుడు తెర వెనుక నుంచి చెబుతానని, చివరివరకూ తెర తీయరాదని షరతు పెట్టాడు. మధ్యలో ఎవరూ లేచి వెళ్లరాదని వెళితే బ్రహ్మరాక్షసులు అవుతారని చెప్పాడు. తెర వెనుక నుంచి పాఠం చెబుతున్నాడు.శిష్యులు వింటున్నారు. ఇంతలో ఒకడికి బుద్ధి పుట్టిబయటకువెళ్లాడు. వెంటనే బ్రహ్మరాక్షసుడు కాలేదు.దాంతో మరొకడు ఇతను రాక్షసుడు కాలేదు, గురువు గమనిస్తున్నారా అన్న సందేహంతో తెర తీసి చూసాడు.అంతే వేయి నాలుకల ఆదిశేషుడు వదిలిన విషపు గాలికి 999 మంది బూడిద కుప్పలుగా మారారు.బయటకు వెళ్లినవాడు వచ్చి ఈ కుప్పలనుచూసి బోరున ఏడవడం మొదలుపెట్టాడు.నాయనా ఏడవకు..ఇది భగవంతుని నిర్ణయం అని అతనికి యోగ విద్య నేర్పించాడు.ఆ తరువాత అతను బ్రహ్మరాక్షసుడుగా మారాడు.అతను గురువును నాకు విముక్తి ఎలా కలుగుతుందని వేడుకున్నాడు.అంత పతంజలి నీకు ఉన్న విద్య అర్హుడైన శిష్యునికి బోధిస్తే మామూలు రూపం వస్తుందని చెప్పారు. ఒకచెట్టు వద్ద చేరి అటు వచ్చే వాళ్లను అర్హుడా కాదా అని పరిశీలించి కాకపోతే తినేసేవాడు. ఎలా అడిగేవాడంటే భుక్ ధాతువుకు త కలిపితే భుక్తంలాగా పచకు త కలిపితే ఏమొస్తుందని అడిగితే ఫక్తం అని చెప్పేవారు.దాంతో మింగేసేవాడు. దాంతో పతంజలియే శిష్యుని రూపంలో చంద్రశర్మ పేరుతో వచ్చి పక్వం అనిచెప్పాడు. ఆరోజుల్లో వ్యాకరణం అభివృద్ధి చెందలేదు కనుక చెప్పలేకపోయారు.అప్పుడు చంద్రశర్మను కూర్చోబెట్టి విద్యలు నేర్పాడు బ్రహ్మరాక్షసుడు. దాంతో ఆయనకు ఆ రూపం పోయి గౌడపాదాచార్యులుగా ఆది శంకరులు గురువు అయ్యాడు. పతంజలి మళ్లీ శిష్యుడిగా గోవింద భగవత్ పాదుడిగా వచ్చాడు.పతంజలి మహర్షి 10 స్వరూపాలు తీసుకున్నాడని,అన్నీ జీవ సమాధులున్నాయంటారు. చిత్తశుద్ధి కోసం యోగ శాస్త్రం,వాక్ శుద్ధి కోసం వ్యాకరణ శాస్త్రం, కాయాన్ని శుద్ధి చేయడం కోసం ఆయుర్వేదం ఇచ్చాడు పతంజలి. మానవాళికి ఎంతో మేలు చేసిన పతంజలి సర్వదా పూజ్యనీయుడే.

**యం.వి.రామారావు, 8074129668**


# కాశ్మీర్ ప్రజల ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేం : ఆరతి మీనన్

కేరళ నుంచి ఆరతి ఆర్ మీనన్ తన తల్లీదండ్రితో, కుమారులతో బైసరన్ క్యాంపు చేరుకున్న కొన్ని క్షణాల్లోనే ముష్కరులు కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో 65 ఏళ్ల ఆరతి తండ్రి కూడా చనిపోయారు. ఆ క్షణం తన కళ్లముందు ఏం జరిగిందో ఆమె ఇలా చెబుతున్నారు.

**బాణాసంచా పేలుళ్లు అనుకున్నాం..**

'దుబాయ్ లో ఉండే నేను పిల్లలను తీసుకుని కేరళలోని కొచ్చికి వచ్చాను. వేసవి సెలవులు గడుపుదామని కాశ్మీర్ టూర్ ప్లాన్ చేశాం. పిల్లలతో కలసి ఏప్రిల్ 21న మేమంతా కాశ్మీర్ వెళ్లాం. 22 ఉదయం పహల్గామ్ చేరుకున్నాం. బైసరన్ క్యాంపుకు కొంత దూరంలో కారు పార్కు చేశాం. అమ్మ కారులోనే ఉండిపోయింది. నాన్న, నేను, పిల్లలు పోనీల సహాయంతో పచ్చిక బయళ్లకు చేరుకున్నాం. కాశ్మీర్ అందాలను చూస్తూ కొంత దూరం నడిచామో లేదో గన్ షాట్‌లు వినిపించాయి. మొదట వాటిని బాణాసంచా అనుకున్నాం. వరుసగా పేలుళ్లు వినిపిస్తుంటే టెర్రర్ దాడి అని అర్థమైంది.

ప్రాణాలు కాపాడుకోవాలని పక్కనే ఉన్న కంచెవైపు పరుగెత్తాం. కంచె కింద నుండి పాక్కుంటూ సురక్షిత ప్రాంతానికి వెళ్లాలనుకున్నాం. కానీ, ఆ కంచె నుండే ఇద్దరు ముష్కరులు మావైపు వచ్చారు. ఒకతను ఏదో అంటున్నాడు, మాకు అర్థం కాలేదు. అర్థం కాలేదని చెప్పాం. ఆ మరుక్షణమే అతను నాన్నపై కాల్పులు జరిపాడు. నాన్న కింద పడిపోయారు. మావైపు వచ్చిన ఇద్దరు దుండగులను నేను చాలా స్పష్టంగా చూశాను. వాళ్లు ఆర్మీ డ్రెస్సులో లేరు. భయంతో పిల్లలిద్దరూ గట్టిగా కేకలు వేశారు. అప్పుడు ఆ మనుషులు మమ్మల్ని దాటుకుని వెళ్లారు. నాన్న చనిపోయాడని నాకు తెలుస్తూనే ఉంది. అయినా పిల్లలిద్దరినీ పట్టుకుని దూరంగా పరుగెత్తాను. అడవిలోకి వెళ్లిపోయాను. ఎటూ దారి కనిపించలేదు. గంటపాటు అక్కడే పిచ్చిదానిలా తిరిగాను. ఫోను సిగల్ రాగానే మా డ్రైవర్ ముసఫిర్‌కి ఫోన్ చేశాను. అప్పుడే మా వైపు కొన్ని పోనీ (గుర్రాలు)లు పరుగెత్తుకుంటూ వచ్చాయి. వాటి వెంట మేము కూడా పరుగెత్తాం' అంటూ ఆ భయంకర క్షణాలని ఆరతి గుర్తుచేసుకున్నారు.



**తెల్లవార్లూ మాతోనే హాస్పిటల్‌లో ఉన్నారు..**

ఆ తరువాత కాశ్మీర్ నుండి కొచ్చికి వచ్చేంత వరకు కాశ్మీర్‌లో ఆరతి ఎంతోమంది కాశ్మీరీలని కలిశారు. వారంతా తనని కుటుంబ సభ్యురాలిగా చూసుకున్నారని ఆమె చెప్పారు. 'మా డ్రైవర్ ముసఫిర్, మరో వ్యక్తి సమీర్ ఇప్పుడు కాశ్మీర్ నాకిచ్చిన అన్నదమ్ములు. నేను క్షేమంగా ఇక్కడి వరకు చేరుకున్నానంటే వారి సాయం వల్లే. నాన్న మృతదేహం మార్చురీ నుంచి ఇక్కడికి తీసుకొచ్చేంత వరకు అన్నీ వారే చూసుకున్నారు. నాన్న శవం కోసం తెల్లవారుజాము 3 గంటల వరకు నేను హాస్పటల్‌లో ఉండాల్సి వచ్చింది. అప్పుడు నన్ను ఎంతో శ్రద్ధగా, వాళ్ల చెల్లిలాగా చూసుకున్నారు. ఆ క్షణం నా కళ్ల వెంట కన్నీళ్లు కారుతూనే ఉన్నాయి. నాన్న పోయిన బాధని దిగమింగుకున్న నా కళ్లు, వాళ్ల ప్రేమకి వర్షించాయి' అంటూ కాశ్మీర్ ప్రజలు తన పట్ల చూపించిన ప్రేమని ఆమె మీడియా ముందు చెప్పారు.


శ్రీనగర్ నుండి వెనుదిరిగన ఆరతి వాళ్లతో అన్న మాటలను కూడా చెప్పారు. 'నాన్నని కోల్పోయిన నాకు ఈ కాశ్మీర్ ఇద్దరు సోదరులను ఇచ్చింది. అల్లా మిమ్మల్ని రక్షించాలి' అని వారితో నేను అన్నాను. అప్పుడు నా ముఖంలో నాన్న పోయిన దు:ఖాన్ని కనిపించనివ్వలేదు. ఎందుకంటే అప్పటికి అమ్మకి ఆ విషయం చెప్పలేదు' అంటున్న ఆరతి, కొచ్చి విమానాశ్రయానికి చేరుకున్న తరువాతే తండ్రి మృతి వార్త తల్లితో చెప్పారు.

**కాశ్మీర్ ప్రజల ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేం..**

తమిళనాడు నుండి ఏప్రిల్ 19న శ్రీనగర్‌కి చేరుకున్న జయతి, ఆమె కొడుకు దాడి జరిగినప్పుడు ఘటన జరిగిన ప్రాంతానికి 3 కి.మీ దూరంలోని బెటవ్ లోయలో ఉన్నారు. ఆ అనుభవాన్ని వాళ్లు ఇలా చెప్పారు. 'బైసరన్‌లో కాల్పులు జరిగాయని తెలిసి మేము చాలా భయపడిపోయాం. కానీ మేము బస చేసిన చోట ఉన్న స్థానికులు మాకు ధైర్యం చెప్పారు. ఎంతమందిని వీలైతే అంతమందిని సురక్షిత ప్రాంతాలకి తరలిస్తామని భరోసా ఇచ్చారు. మమ్మల్ని వాళ్లు సొంత తమ్ముళ్లా, అక్కల్లా చూసుకున్నారు' అని తమిళనాడుకు చేరుకున్న వాళ్లు చెప్పారు. ఆ ప్రయాణం గురించి జయతి ఇంకా ఇలా చెబుతున్నారు. 'కాశ్మీర్‌లో సూపర్ డ్రైవర్స్ ఉన్నారు. నేను మున్నార్ నుంచి కొడైకెనాల్ వరకు యాత్ర చేశాను. కానీ కాశ్మీర్‌లో ఉన్నటువంటి నైపుణ్యం గల డ్రైవర్లను ఎక్కడా చూడలేదు. ఎవరికీ ఇబ్బంది లేకుండా, వాహనాలకు డ్యామేజీ జరగకుండా చాలా నేర్పుగా వాళ్లు వాహనాలని నడిపిస్తారు. ఆ విషయమే నేను అడిగినప్పుడు అతడు నవ్వుతూ ' మీ (పర్యాటకుల) వల్లే మేము బతుకుతున్నాం. మీకు ఏ ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. అలాగే క్షేమంగా, సకాలంలో గమ్యం చేర్చాలి. అందుకే వేగంగా డ్రైవింగ్ చేసినా జాగ్రత్తగా ఉంటాం' అన్నాడు అని ఆమె చెప్పారు. ఈ ఘటనతో తాము ట్రిప్‌ని మధ్యలోనే క్యాన్సిల్ చేసుకుని వచ్చాము. అంత మంచి మనుషులతో ఎక్కువ రోజులు గడపలేకపోయాం' అంటూ జయతి ఒకింత బాధగా చెప్పారు. ఆమె మాటలకు అడ్డు పడుతూ, జయతి కొడుకు ఫోనులో ఓ ఫొటోని చూపిస్తూ ఇలా అన్నారు.

**నాకు అన్నలా కనిపించాడు..**

'ప్రజలంతా ముస్లింలు, క్రిస్టియన్లు అని మాట్లాడుతున్నారు. ఇదిగో ఈ ఫొటో చూడండి. మమ్మల్ని కాశ్మీర్‌లో అందమైన ప్రదేశాలకి తిప్పిన మా డ్రైవర్‌తో మేము దిగిన ఫొటో ఇది. అతను ముస్లిం. దాడి తరువాత మాకు ధైర్యం చెప్పి విమానాశ్రయానికి చేర్చేవరకు కూడా అతను మాకు సాయంగా నిలిచాడు. భయపడొద్దని మాకు ధైర్యం చెప్పాడు. నాకు అప్పుడు అతను ఒక అన్నలా కనిపించాడు. మేమంతా కొన్ని గంటలపాటు వాళ్లతో కలిసి ప్రయాణించాం. వారి మాటల్లో, మా పట్ల చూపించిన ప్రేమలో మాకు ఒకటే అర్థమైంది. కులం, మతంతో వారికి సంబంధం లేదు. కాశ్మీర్‌కి వచ్చిన అతిథులను గౌరవంగా చూసుకోవడమే వాళ్లకి తెలిసింది' అంటున్నాడు.



**మాకు శిక్ష వేయకండి..**

దాడిలో భర్తని కోల్పోయి ఇంటికి చేరిన ఓ కుటుంబం తమకెదురైన అనుభవాన్ని ఇలా చెప్పింది. 'నా భర్తని చంపింది ముస్లింలే. అయితే మేం క్షేమంగా ఇంటికి వచ్చేలా చేసింది కూడా ముస్లింలే. అందరినీ ఒకే గాటన కట్టేయలేం. మేం బయల్దేరిన దగ్గర నుండి మాకు ఆతిథ్యమిచ్చింది, పోనీల ద్వారా బైసరన్‌కి చేర్చింది, హెూటల్ సిబ్బంది.. అందరూ ముస్లింలే. వారంతా మమ్మల్ని చాలా ప్రేమగా చూసు కున్నారు. మేం ముస్లింలతోనే కలిసి ఉంటున్నాం. వాళ్లతో పాటే పెరిగాం' అని తల్లి చెబుతుంటే కూతురు కూడా తన అనుభవాన్ని ఇలా చెప్పారు. 'మేము ఈ రోజు ఇలా మాట్లాడుతున్నామంటే కాశ్మీరీ ముస్లింలు చేసిన సాయం వల్లే. మమ్మల్ని ఎయిర్‌పోర్ట్ వరకు చాలా క్షేమంగా తీసుకువచ్చారు. మాకు వీడ్కోలు పలుకుతూ క్యాబ్ డ్రైవర్ రెండు చేతులూ జోడించి ఇలా అన్నాడు : 'మేం తప్పు చేయలేదు. మమ్మల్ని ద్వేషించకండి. ఎవరో చేసిన తప్పుకి మాకు శిక్ష వేయకండి' అని ఆమె చెప్పింది.

ఈ మాటల్లో ఎంతో బాధ అంతకుమించి అభద్రత కనిపిస్తోంది. అందుకే ఇప్పుడు ఆలోచించి అడుగులు వేయాలి. ఉన్మాదం తలకెక్కిన వ్యక్తులు చేసే ప్రలోభాలకు లోబడి, మనతో చిరకాలం నుంచి స్నేహం చేస్తున్న అబ్దుల్ భారుని వదులుకుంటామా! మనకి ఏ కష్టమొచ్చినా, 'నేనున్నాన'ంటూ సాయం చేసే సలీమా అక్కని ఇంటికి రావద్దని చెబుతామా! ఆలోచించండి.

## ట్విట్టర్‌లో బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన సభాపతి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):- పద్మభూషణ్ అవార్డు అందుకున్న సినీ నటుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.సినీ రంగంలో మరియు ప్రజాసేవలో సినీ నటుడు బాలకృష్ణ చేసిన విశిష్టమైన సేవలకు గాను భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డుతో సత్కరించడం హర్షణీయమన్నారు.మా బాలయ్య బాబుకు ఈ గౌరవానికి గాను హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేస్తున్నానన్నారు. తండ్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో నడుస్తూ, తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఎన్నో అద్భుతమైన పాత్రల ద్వారా ప్రజలను మెప్పించిన ఘనత నందమూరి బాలకృష్ణదన్నారు.ఎమ్మెల్యేగా సేవలందించడమే కాక, బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎన్నో మందికి ఆపన్నహస్తం అందిస్తూ, ప్రజాసేవలో విశేషంగా కృషి చేస్తున్నారన్నారు.భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి, ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని స్పీకర్ తెలిపారు.

## నేడు పాలీసెట్ పరీక్ష



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- పాలిటెక్నిక్ కోర్స్ లలో ప్రవేశాల కొరకు నిర్వహించు పాలీసెట్ పరీక్ష-2025 తేదీ. 30-04-2025 న నిర్వహించడం జరుగుతుందని,ఈ పరీక్షకు అనకాపల్లి పట్టణంలో 14 కేంద్రాలలో, అదేవిదంగా నర్సీపట్నం పట్టణంలో 09 కేంద్రాలలో వెరసి మొత్తం అనకాపల్లి జిల్లాలో 23 కేంద్రాలలో పరీక్ష నిర్వహించ బడుతుందని, అనకాపల్లిలో 6574 విద్యార్థులు నర్సీపట్నంలో 2448 విద్యార్థులు, మొత్తం 9022 మంది విద్యార్థులు ఆనకాపల్లి జిల్లాలో పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షకు హాజరగు విద్యార్థులకు పలు సూచనలు తెలియజేశారు.ప్రతి విద్యార్థి హాల్ టిక్కెట్ తీసుకొని పరీక్షాన కేంద్రానికి రావాలి, ప్రతి విద్యార్థి పరీక్షకు గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి,అనగా ఉదయం 10 గం. లకు తప్పని సరిగా చేరుకోవాలి,ఉదయం 11.00 గం. తరువాత విద్యార్థులకు ఎట్టి పరిస్థితులలోన పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించరు.

4. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి బాల్ పాయింట్ పెన్ (బ్లాక్), హెచ్ బి/2బి పెన్సిల్, ఎరేజరు, షార్పనర్ తీసుకొని రావవలెను,ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు (టాబ్స్, మొబైల్ ఫోన్స్) క్యాలిక్యులేటర్స్, స్మార్ట్ వాచ్లు మొదవైనవి) పరీక్షా గదిలోనికి అనుమతించరు అని ఈ సూచనలను పరీక్షకు హాజరకు విద్యార్థులు తప్పక పాటించ వలసిందిగా పాలిసెట్ -2025 జిల్లా కోర్డినేటర్ ఐ యు ఎస్ ఎస్ .శ్రీనివాసరావు తెలిపారు.

## గ్రామ స్థాయిలో టీడీపీని బలోపేతం చేయాలి

### మాజీ జిల్లా టీడీపీ కార్యదర్శి ముక్కలి. మహేష్



జి.మాడుగుల/జి.కె.వీధి, (విశాఖ సమాచారమ్):- జి. కె వీధి పంచాయతీ పి. కొత్తూరు లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల ను మాజీ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ముక్కలిమహేష్ పంపిణి చేసారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో తెలుగుదేశం పార్టీ ని బలమైన శక్తి గా బలోపేతం చేయుటకు ప్రతీ ఒక క్రియా శీల కార్యకర్త కృషి చేయాలని జి. కె. వీధి మండలంలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఎదగటానికి క్రమశిక్షణ గల నాయకులు క్రియాశీల కార్యకర్తల కృషి ఎంతో అవసరమనిఅన్నారు.గ్రామ మండల స్థాయిలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకొని వెళ్లే బాధ్యత కార్యకర్తల దేనని మ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వండలం. బాలయ్య జి. కె. వీధి మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు భూత్ కన్వీనర్ మానుగూరు చిన్నబాబు పలువు సీనియర్ టిడిపి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# త్రాగు నీరు పరిష్కారం చేయాలి

### ఖాళీ బిందెలతో మహిళలు నిరసన



రావికమతం, (విశాఖ సమాచారమ్):- కొమిర ఎస్ టి.బి సి కాలనీలో మంచినీరు సమస్య పరిష్కారం చేయాలని ఖాళీ బిందెలతో గ్రామ మహిళలు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు త్రాగు నీరు సమస్య పై మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ న అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక లో ఫిర్యాదు చేయగా,మండల ఈ ఓ ఆర్ డి భుజంగరావు స్వయంగా పరిశీలన చేశి ఎగువన ఉన్న ఇళ్లకు ప్రత్యేక పైపు లైన్ ఏర్పాటు చేసి నీరు ఇస్తామని చెప్పారు.పంచాయతీ సెక్రెటరీ వారం రోజుల్లో పరిష్కారం చేస్తామని వారు చెప్పారు.సమస్య పరిష్కారం అయినట్టు గ్రీవెన్స్ లో ఫిర్యాదును క్లోజ్ చేశారు, కానీ సమస్య పరిష్కారం చేయలేదు అని వారు తెలిపారు. చుట్టుపక్కల అందరికీ నీళ్లు వస్తున్నాయి.ఎగువన బాగానే ఉన్నా మా ఇల్లులకు నీళ్లు రాకపోవడంతో మేము అనేక ఇబ్బందులకు గురవుతున్నాము అని వారు ఆవేదన చెందారు.పాండవులు గుడి వద్ద నుండి యాదవులు కాలనీ పైపు ఏర్పాటు చేసి అక్కడ నుంచి నీరు ఇస్తే అందరికీ సక్రమంగా నీరు వస్తుందని,దీనికి ఎస్టిమేషన్ వేశామని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చెప్పున్నారు.పంచాయతీ సెక్రటరీ త్వరలోనే పైపులైన్ వేస్తామని చెప్పారు. కానీ కార్యాచరణ అమలు చేయకపోవడంతో నర్సీపట్నం కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదికలో మరల అర్జీ పెట్టామని వారు తెలిపారు.తక్షణమే అధికారులు స్పందించి మాకు మంచి నీటి సమస్య పరిష్కారం చేయవలసిందిగా కోరుతున్నాము వారు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో బూరిగ. లక్ష్మి రేణుక,తోక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీలతోనే పార్టీ బలోపేతం

### తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి



జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- గ్రామ కమిటీలతోనే పార్టీ బలోపేతం అవుతుందని అవే కీలకపాత్ర పోషిస్తాయని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు శ్రీమతి గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. పాడేరులోని గిడ్డి ఈశ్వరి స్వగృహంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, నాయకుల అత్యవసర సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈశ్వరి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసే ప్రతి ఒక్కరికి సరైన సమయంలో అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం గ్రామ కమిటీల ద్వారానే లభిస్తుందని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఈరోజు తెలుగుదేశం పార్టీ కీలక భూమిక పోషించబోతుందని ఈ కార్యక్రమంలో మనమంతా భాగస్వామ్యం అయ్యేలా కృషి చేయాలని ఆమె సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో మొన్న జరిగిన ఎన్నికల్లో వైసిపి గెలిచిన దాని ప్రభావం ఇప్పుడు లేదని తెలిపారు. ప్రజలంతా తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని నారా చంద్రబాబు నాయుడు ఆలోచన విధానానికి ప్రతి ఒక్కరూ ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు.అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని కాపాడే శక్తి కేవలం చంద్రబాబు నాయుడుకి మాత్రమే ఉందనే విషయాన్ని ప్రజలంతా గ్రహించారని తెలిపారు. అందుకే మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 164 స్థానాల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే దిశగా గ్రామ కమిటీలు బలోపేతం చేయాలని తెలిపారు.ప్రతి గ్రామంలోనూ రెండు రోజుల్లో కె ఎస్ ఎస్ లను, క్లస్టర్ ఇన్చార్జిల నియామకం పూర్తి అవ్వాలని ఆమె ఆదేశించారు. ఈ ప్రక్రియ పూర్తయిపోయిన వెంటనే ప్రతి పంచాయతీకి గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి పేర్కొన్నారు.గ్రామ కమిటీల్లో ఉండే ప్రతి సభ్యుడు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రతి సమస్య పట్ల సానుకూలంగా స్పందించి దాని పరిష్కారం దశగా అడుగులు వేయాలని సూచించారు. ఏ సమస్య ఉన్నా తనకు తెలియజేయాలని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ కమిటీలు బలంగా పనిచేసినప్పుడే పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంటుందని తెలిపారు.

**మోడీ సభను విజయవంతం చేద్దాం**

అమరావతి పునర్నిర్మాణానికి సంబంధించిన పనులకు శంకుస్థాపన చేసేందుకు భారత ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ వచ్చే నెల రెండో తేదీన అమరావతికి విచ్చేస్తున్న సందర్భంగా ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిడ్డి ఈశ్వరి కోరారు. ప్రతి గ్రామం నుంచి మోడీ సభకు తరలి వెళ్లేలా చూడాలని సూచించారు.జగన్ తీరుతో అప్పుల రాష్ట్రమే కాకుండా రాజధాని రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిపోయిందని ఇప్పుడు చంద్రబాబు నాయుడు రాజధాని పునర్నిర్మాణం,రాష్ట్ర నిర్మాణం కోసం మోడీ సహకారంతో కృషి చేస్తున్నారని ఈ సభను విజయవంతం చేయడం ద్వారా మరింత ఉత్సాహం ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు శ్రీమతి బొర్రా విజయ రాణి, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు పోలపర్తి గోవింద మాస్టర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు డప్పోడి వెంకటరమణ (బుజ్జి), పార్లమెంట్ నియోజకవర్గ సభ్యురాలు డిప్పల కుమారి, పార్లమెంట్ మహిళా అధికార ప్రతినిధి మల్లంగి సుబ్బలక్ష్మి, టిడిపి పాడేరు మండల అధ్యక్షులు కూడి రామనాయుడు, జి. మాడుగుల మండల పార్టీ అధ్యక్షులు వంతల కొండలరావు, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు కిల్లో పూర్ణచంద్ర రావు తదితరులు, టిడిపి నాయకులు హాజరయ్యారు.

# పునర్చరణ, నమూనా పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### పోటీ పరీక్షల అభ్యర్థులకు సివిల్స్ విజేత 'రావాడ' సూచన



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు పునర్చరణ, నమూనా పరీక్షలు రాయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సివిల్స్ విజేత రావాడ సాయి మోహిని మానస సూచించారు. పోటీ పరీక్షల శిక్షణ కేంద్రంగా ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని సోమవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షల ఔత్సాహకులను ఉద్దేశించి మానస మాట్లాడుతూ స్వయం శ్రద్ధ, సరైన మార్గదర్శకులు, తల్లిదండ్రుల ప్రేరణ, క్రమంగా చదివితే పోటీ పరీక్షల్లో తప్పనిసరిగా విజయం సాధించవచ్చన్నారు. పరీక్షల్లో సమయ నిర్వహణ-సద్వినియోగం, వేగం కీలకమని, ఇందుకోసం అభ్యర్థి రోజుకు ఒకట్రెండు ఆన్‌లైన్ నమూనా పరీక్షలు రాసి స్వీయవిశ్లేషణ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు పట్టున్న సబ్జెక్టులపైన, బాగా చదివిన అధ్యాయాలపైన పరీక్ష తేదీ చివరి రోజుల్లో దృష్టి సారించాలన్నారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్ష రాయాలన్నారు. పోటీ పరీక్షల్లో ఎక్కువ ప్రశ్నలు జ్ఞాపకశక్తి ఆధారితంగానే ఉంటాయన్నారు. సహనం, పట్టుదల, ప్రణాళిక, సమయ సద్వినియోగం పాటించిన పోటీ పరీక్షల అభ్యర్థులు విజేతలుగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు. ఆచరణాత్మక అలవాట్లు విఫలమైనప్పుడు స్వీయ విశ్లేషణ అత్యవసరమన్నారు. ఈ విశ్లేషణ పోటీ పరీక్షలకే కాకుండా నిజ జీవితానికి కూడా వర్తిస్తుందన్నారు. నైపుణ్యాన్ని పెంచుకుంటే విజయం ఖచ్చితమన్నారు. భాష కన్నా కంటెంట్ పైన విద్యార్థులు దృష్టి పెట్టాలని సివిల్స్ విజేత మానస అన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాంద్రేగుల వెంకటరమణ అధ్యక్షోపన్యాసం చేస్తూ భవిష్యత్‌లో సివిల్స్‌కు గ్రంథాలయంలో శిక్షణ ఇవ్వడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీ గౌరీ గ్రంథాలయం అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీతలు కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్, కాంద్రేగుల సత్యనారాయణ (ఎస్ఎఫ్ఐ), మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, కాంద్రేగుల జగ్గారావు, బొడ్డేడ జగ్గఅప్పారావు పాల్గొన్నారు. అనంతరం సివిల్స్ ఫలితాల్లో జాతీయస్థాయిలో 975వ ర్యాంకు సాధించిన రావాడ సాయి మోహిని మానసను శ్రీ గౌరీ గ్రంథాలయం ఘనంగా సత్కరించింది.

# ప్రధాని మోదీ సభను జయప్రదం చేయండి

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- మే 2 తేదీన అమరావతి పున ప్రారంభోత్సవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచ్చేస్తున్న సందర్భంగా భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గ పరిశీలకులుగా మాజీ శాసన మండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ 10,000 జనాభా సేకరించాలని పామర్రు నియోజకవర్గం నాయకులకు కార్యకర్తలు నిర్దేశించారు గత వైసిపి పాలనలో అమరావతిని నాశనం చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వం దానికి ప్రతిఫలంగా ప్రజలు వైసిపి కి 11 సీట్లకి పరిమితం చేసి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వానికి విజయాన్ని కట్టబెట్టి అమరావతి నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధిలో దూసుకు వెళ్లే విధంగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రభుత్వం అమరావతికి అత్యధికంగా నిధులు కేటాయించి, రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కోట్లాదిగా నిధులు మంజూరు చేస్తూ అమరావతి ఏకైక రాజధానిగా నిర్మాణానికి పరుగులు తీస్తుందని, దానికి తగిన విధంగా వైసీపీకి బుద్ధి చెప్పాలని ఆలోచనతో ప్రధాని మోడీ సభను విజయవంతం చేయడానికి కూటమి పార్టీలు నాయకులు కార్యకర్తలు మహిళా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా గ్రామాలు పట్టణం వార్డుల వారీగా ప్రజలను చైతన్యపరిచి మోడీ బహిరంగ సభను విజయవంతం చేసే విధంగా శాసనసభ్యులు కుమార్ రాజా నాయకత్వంలో మీ వంతు సహాయ సహకారాలు అందించాలని నాగ జగదీష్ పార్టీ శ్రేణులను కోరారు.

# విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

## డిఎస్సీ( స్కూల్ అసిస్టెంట్ ) బయాలజీ

1.మొక్కలు ఎందువల్ల కాండాలు గురుత్వాకర్షణకు వ్యతిరేక దిశలను వేర్లు గురుత్వాకర్షణ దిశలను పెరుగుతాయి

జ. గురుత్వాకర్షణ అనువర్తనం

2. పరదీకరణం తర్వాత పిండం అభివృద్ధి చెందడం ఏ వారంలో మొదలవుతుంది !?

జ.6 వారంలో, క్రోమోజోమ్ ల ఉనికి ఉంటే పురుష లక్షణాలను అభివృద్ధి చేస్తుంది

3. గుండెలోని కవాటాలు రక్తాన్ని ఎన్ని దిశల్లో ప్రవహింప జేస్తాయి!?

జ.ఎల్లప్పుడూ ఒకే దిశలో

4 లాలాజలంలో ఉండే ఏ ఎంజైమ్ పిండి పదార్థాలను పాక్షికంగా చక్కెరలుగా మారుస్తాయి

జ.టయాలిన్/ అమైలేజ్

5. వెనుక మెదడులోని ఏ భాగం రక్తపోటు లాలాజలం వాంతులు మొదలైన అసంకల్పిత చర్యలను నియంత్రిస్తుంది!?

జ. వెనక మెదడు యొక్క మజ్జా ముఖం

6. మెదడులోని అతిపెద్ద భాగం!?

జ.మస్తిష్కం

7. ఓజోన్ పొర క్షణత్తకు ప్రధాన కారణం ఏమిటి!?

జ.రిఫ్రిజిరేటర్ ఏసీలు మరియు అగ్ని మాపక క యంత్రాలలో ఉపయోగించే క్లోరో ఫ్లోరో కార్బన్లు

8. ప్రోటీన్ పై పనిచేసే ఎంజైమ్లు !? జ.పెప్సిన్ మరియు ట్రిప్సిన్

9. అస్యకుహరం వద్ద లాలాజలం దేనిని స్రవిస్తుంది!?

జ.అలమైలేస్

10. ప్రాథమికంగా అలైంగికంగా ప్రత్యుత్పత్తి చేసే జీవులు!?

జ. ఏకకణ జీవులు

11 నాడీ కణదేహం నుంచి శాఖలు లాంటి పొడిగింపులను ఏమంటారు!?

జ. డెండ్రైట్స్

12. నాడీ వ్యవస్థలో కణ దేహం నుండి విస్తరించిన పొడవైన ఒకే ఒక తంతువు !?

జ.ఆక్సాన్

13. నాది వ్యవస్థలోని ఆక్సాన్ ను కప్పి ఉంచే కొవ్వుపొ రను ఏమంటారు!?

జ . మైలిన్ తొడుగు

14. జన్యు శాస్త్ర పితామహుడు !?

జ.గ్రిగెర్ జాన్ మెండెల్

15. మన శరీరంలో కార్బోహైడ్రేట్స్ మరియు ప్రోటీన్ జీవన్ జీవక్రియను నియంత్రించేది థైరాక్సిన్

16. ఆహారంలో తగినంత అయోడిన్ లేనప్పుడు థైరాయిడ్ గ్రంధి పరిమాణం పెరుగుతుంది

17. థైరాయిడ్ గ్రంధి పెరగడాన్ని సాధారణ గాయిటర్ వ్యాధి అంటారు

18. ఆహార నాళం యొక్క పొడవైన భాగం ఏది!?

జ. చిన్నప్రేగు

19. నోటిని జీర్ణాశయం కలిపేది ఆహార వాహిక

20. చనిపోయిన మొక్కలు మరియు జంతువులను విచ్ఛిన్నం చేసేవి ఏమిటి!?

జ. బ్యాక్టీరియా మరియు శిలీంద్రాలు వంటి విచ్ఛిన్న కారులు

**బొల్లిపో మధుశేఖర్**
**9390893223**

## డీఎస్సీ - సోషల్ (స్కూల్ అసిస్టెంట్)

### భారతదేశం - భౌగోళిక స్వరూపాలు (10 వ తరగతి)

19. హిమాలయాలకు సరిహద్దుగా బ్రహ్మపుత్ర లోయ ఉంది.

20. అరుణాచల్ ప్రదేశ్‌లో దిహంగ్. లోయ తరువాత హిమాలయాలు ఆడపిన్ను వంపు తీసుకుని దక్షిణానికి తిరిగి ఈశాన్య రాష్ట్రాలన్నింట్లో విస్తరించి ఉన్నాయి.

21. భారతదేశానికి ఇక్కడ తూర్పు సరిహద్దుగా హిమాలయాలు ఉన్నాయి

22.ఈ పర్వతాలను "పూర్వంచల్ " అంటారు . ఇవి అవక్షేప శిలలతోనూ, ఇసుకతోను ఏర్పడి ఉన్నవి.

23. ప్రాంతీయంగా పూర్వాంచల్ పర్వతాలను పాట్ కాయ్ కొండలు, నాగా కొండలు , మణిపూర్ కొండలు , ఖాసీ కొండలు, మిజో కొండలు అని అంటారు.

24. తీవ్ర చలి కాలంలో మధ్య ఆసియా నుండి వచ్చే చల్లటి గాలులను హిమాలయాలు అడ్డుకుంటాయి .

25. ఉత్తర మైదానం మూడు హిమాలయ నదులైన గంగ ,సింధు, బ్రహ్మపుత్రలు, వాటి ఉపనదుల వల్ల ఏర్పడింది.

26. భారతదేశంలో సింధు నది మైదానాన్ని మూడు భాగాలుగా విభజింపవచ్చును అవి : పశ్చిమ భాగం ,మధ్యభాగం ,తూర్పు భాగం.

27. హిమాలయాల నుంచి ప్రవహించే సింధూ నది దాని ఉపనదులైన జీలం, చీనాబ్ ,రావి ,బియాస్,సట్లెజ్ లతో పశ్చిమ భాగం ఏర్పడింది.

28. సింధూ నది పరివాహక ప్రాంతం అధిక భాగం పాకిస్తాన్ లో ఉంది . కొంత భాగం మాత్రమే పంజాబ్, హర్యానా మైదానాల్లో ఉంది.

29. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అంటారు.

30.. గంగా సింధు మధ్య భాగం గంగా మైదానంగా ప్రఖ్యాతి పొందింది. ఇది గగ్గర నది నుంచి తీస్తా నది వరకు విస్తరించి ఉంది. ఈ భాగం ఉత్తరప్రదేశ్, బీహార్ ,హర్యానా ,జార?ండ్ ,పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోనూ ఉంది.

31. గంగా సింధు తూర్పు భాగం అసోంలోని బ్రహ్మపుత్ర లోయలో ఉంది.

32. హిమాలయ నదులులో ప్రవహించే రాళ్లు, గులకరాళ్లు వంటి వాటిని శివాలిక్ పర్వత భాగంలో 8 - 16 కిలోమీటర్ల సన్నటి మేఖలుగా నిక్షేపణం చేస్తాయి . వీటిని 'భాబర్ ' అంటారు.

**డా.పి.వి.రామ్, ఎం.ఏ, బి.ఈడి, పి.హెచ్.డి**
**విశాఖ సమాచారమ్, 9553574250**

2nd pages11.qxd 4/29/2025 9:11 PM Page 6



## బ్లాక్ స్టోన్ క్వారీ, క్రషర్ యూనిట్ల ఆకస్మిక తనిఖీ



**అనకాపల్లి(మార్టూరు), (విశాఖ సమాచారమ్):-** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అనకాపల్లి మండలం, మార్టూరు గ్రామ పంచాయతీ పరిధిలోని క్వారీ, స్టోన్ క్రషర్ యూనిట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయనతో పాటు అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అశోక్ కుమార్, ఎస్సై జి.రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ క్వారీ, స్టోన్ క్రషర్ యూనిట్లలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ప్రతి క్వారీ మరియు క్రషర్ యూనిట్ వద్ద హెచ్చరిక బోర్డులు (సేఫ్టీ బోర్డులు) ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతీ క్వారీ,స్టోన్ క్రషర్ యూనిట్ల దగ్గర అక్కడకి వెళ్లగానే అది ఎవరిదో అందరికీ తెలిసేలా మరియు సరిహద్దులు నిర్ణయిస్తూ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.మైన్స్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తో జాయింట్ గా ఇన్స్పెక్షన్ చేసి నియమ నిబంధనలు పాటించని వారి మీద, భద్రత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన యూనిట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం అనివార్యమని ఎస్పీ చెప్పారు.

## నేరేడు బంధలో మలేరియా నివారణ చర్యలు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల చీ మలపాడు సచివాలయంలో గల నేరేడు బంధ గ్రామమునకు హెచ్ఎస్ రమణ ఎల్ టి మహేష్ మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ రమణ సందర్శించారు. ఆ ఊరిలో ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ మరియు ఆ గ్రామంలో గల ప్రజలు అందరకు ఆర్డిటి కిట్లతో రక్తపరీక్షలు చేసి మందులను ఉచితంగా ఇచ్చారు మలేరియా రాకుండా దోమతెరలు వాడాలని నీటి నిలువలు లేకుండా ఉంచాలని కాచి వడపోసిన నీరును తాగాలని పరిసారాలను పరిశుభ్రంగా చూడాలని సూచించారు. ఆర్ డి టి కి టెస్టుల్లో ఆరుగురు కి జ్వరాలు ఉన్నవి వారికి వైద్య సహాయం అందించారు అనకాపల్లి జిల్లా మలేరియా ఆఫీసర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

# ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలి

- ఏపీ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్
- జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరవధిక సమ్మె



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్లే కార్డులతో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా నిరవధిక సమ్మె నిర్వహించి నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఆర్థికేతర సమస్యలతో కొట్టుమిట్టాడుతూ సమస్యలు పరిష్కరించాలని ఎన్నిసార్లు అధికారులను ప్రాధేయపడిన పెడ చెవిని పెట్టిన నేపథ్యంలో మేము గత నెల 21 తేదీన కమిషనర్ కి అసోసియేషన్ తరపున మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. తదుపరి జరిగిన చర్చల్లో కూడా ఎటువంటి ఆమోదయోగ్యమైన సమాధానం ఇవ్వకపోవడంతో శాంతియుత నిరసన కార్యక్రమాలకు ఉధృతం చేసి ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించేలాగా చేయాలని ఉద్దేశంతో ఏప్రిల్ 28 నుండి. మా ప్రధాన డిమాండ్లతో నిరావధిక సమ్మె చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధన ప్రకారము ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ జరగాలని పని ఆధారిత ప్రోత్సాహాలను క్రమబద్ధకరించాలని పిఎఫ్ పునరుద్ధరించాలని క్లినికల్అద్దె బకాయిలను వెంటనే చెల్లించి క్రమబద్ధీకరించాలని, నిర్దిష్టమైన జాబు చార్ట్ అందించాలని, హెచ్ఆర్ పాలసీ ఇంక్రిమెంట్ ట్రాన్స్ఫర్ పితృత్వ సెలవులు మొదలవినువి అమలు చేయాలని తమ న్యాయమైన డిమాండ్లను సాధించుటకు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్నా ఈ కార్యక్రమంలో అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# డీఈవో గిడ్డి అప్పారావు నాయుడుకి సత్కారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా పరిధిలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ, ఉత్తమ ఫలితాల సాధనకు విశేష కృషి చేసిన అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు ను నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం సత్కరించారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమం లో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు తుంపాల వెంకటరమణ, నక్కా శ్రీనుబాబు సత్కరించి, అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి 10వ తరగతి సిలబస్ పూర్తి చేయించడంలోనూ, ప్రత్యేకత నిర్వహించడంలోనూ ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు, అవినీతి, అక్రమాలు, ఆరోపణలకు తావు లేకుండా పక్కాగా నిర్వహించారని కొనియాడారు. అలాగే జిల్లాలో ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. జిల్లా కేంద్రం అనకాపల్లి లోనే రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వచ్చిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం, ఓపెన్ స్కూలు ఇంటర్మీడియట్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం పక్కా ఏర్పాటులతో ఆయన సారథ్యంలో విజయవంతంగా సకాలంలో పూర్తయిందన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో జిల్లా ఐదో స్థానం పొందడంతో పాటు, జిల్లాలో పలువురు విద్యార్థులు అత్యధిక మార్కులను సాధించి రాష్ట్ర స్థాయిలో మన్ననలు పొందారన్నారు. రానున్న విద్యా సంవత్సరంకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి, ఆయన బృందాన్ని అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న ఉపాధ్యాయ బదిలీలను ఆన్లైన్ విధానం కాకుండా, కౌన్సిలింగ్ విధానంలో నేరుగా నిర్వహించాలని, ఖాళీలన్నింటికీ పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయ స్థానాల ఖాళీలను బ్లాక్ చేయకుండా, అన్ని ఖాళీలను కౌన్సిలింగ్ లో చూపించాలని, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పరీక్షల రెమ్యూనరేషన్లు విడుదల చేయాలని, యూపీ స్కూల్, ప్రైమరీ స్కూల్ విద్యార్థుల రూల్ ప్రకారం ఎస్జీటీ లను నియమించాలని కోరారు. ఉమ్మడి జిల్లా విశాఖ ప్రాతిపదికన బదిలీలు జరుగుతున్నప్పటికీ అనకాపల్లి జిల్లాకు చెందిన ఉపాధ్యాయుల బదిలీల కోసం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు అవసరమైన సమాచారం, సహకారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కోట్నీ రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, జిల్లా ఉపాధ్యక్షులు రాజా రమేష్, బుచ్చియ్య పేట మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు నాయుడు, లోకేష్, చోడవరం మండల శాఖ ప్రధాన కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువత మేలుకో - జీవో నెంబర్ 3 కోసం పోరాడుదాం



**కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):-** మే 2 2025 జరగబోయే బందును జయప్రదం చేసి తద్వారా గిరిజన చట్టాలు కాపాడుకుందాం అని వైసిపి మండల అధ్యక్షుడు బిడిజన్ అప్పారావు, సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు, సిపిఎం మండల కార్యదర్శి సర్ మూర్తి సూరిబాబు అన్నారు.జీవో నెంబర్ 3 వల్ల గిరిజన నిరుద్యోగ డీఎస్సీ అభ్యర్థులు తీవ్ర నష్టపోతున్నారని దీనిపై ప్రభుత్వం పునరా ఆలోచన చేయాలని గిరిజన ఐక్య సమితి నాయకులు అన్నారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము ఏర్పడి మెగాడిఎస్ పై మొదటి సంతకం పెట్టిందని,రాష్ట్ర ప్రభుత్వము 16 వేల 437 టీచర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని విద్యాశాఖ తెలిపింది అన్నారు.ఈనెల 20 ఏప్రిల్ 2025 మెగా డిఎస్సి షెడ్యూల్ ప్రకటించినప్పటికీ పాడేరు ఐటీడీఏ లో గిరిజన సంక్షేమ శాఖ లో 400 పోస్టులు నోటిఫికేషన్ విడుదల చేసింది అందులో కేవలం ఆదివాసులు కోసము 24 పోస్టు మాత్రమే ఉన్నాయి, ఆదివాసి ఆదివాసి షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న గిరిజన నేతలకు 376 పోస్టులు కేటాయించడము ఆదివాసులకు తీరని అన్యాయము, ద్రోహము చేయడమే.

జీవో నెంబర్ 3 ఉంటే ఆదివాసులకు నూటికి నూరు శాతం ఉద్యోగాలు ఉండేవి ఇప్పుడు జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు రద్దు చేయటం వల్ల 24 పోస్టులు ఆదివాసులకు పరిమితమై అయినవి. రాను రాను గిరిజన చట్టాలు కనుమరుగై పోతున్నాయి గిరిజన యువత మేలుకో తేదీ 2 -6-2025 జరగబోయే బందుకు అందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని మన చట్టాలు మనం కాపాడుకుందాం, ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు బిడి జన అప్పారావు, సిపిఐ మండల కార్యదర్శి ఇరవాడ దేవుడు, సిపిఎం మండల కార్యదర్శి సూరిబాబు, వైయస్సార్ నేత నర్సీ కృష్ణ,దర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్‌ను అభినందించిన మాజీ మంత్రి దాడి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** మమహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గా ఎన్నికైన సందర్భంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ ఛాంబర్ లో పీలా శ్రీనివాసరావు కు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రివర్యులు దాడి వీరభద్ర రావు పక్కన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్.

# ముగిసిన శ్రీరామ రక్షా రథయాత్ర





**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):-** మండలంలో సోమవారంతో శ్రీరామరక్ష రథయాత్ర ముగిసింది.

మత్రిపాలెం, కుమ్మరాపల్లి,మొరకాడ, రజాల, కట్టుబోలు,దిమిలి గ్రామాలలో విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీరామరక్షా రథయాత్ర ఎలమంచిలి పురపాలక సంఘం చైర్ పర్సన్ పీలా రమకుమారి పర్యవేక్షణలో ఆరు రోజులపాటు ఘనంగా నిర్వహించారు.గ్రామాలలో ప్రజలు శ్రీరామరక్షా రథానికి కోలాటాలు తప్పుడు గుళ్ళతో స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. చిన్న పెద్ద తేడా లేకుండా బాల రాముని దర్శించుకున్నారు.వేద పండితులు శ్రీమన్నారాయణకి హారతి ఇచ్చే విధానంతో ప్రజలందరూ శ్రీరామభక్తి లో మునిగిపోయారు. అనంతరం మంగళవారం నుండి ఎలమంచిలి మండలంలో ప్రారంభం అవుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో వసంతవాడ దిన్ బాబు,వర్మ, రవి వర్మ,శివాజీ రాజా బహదూర్, కొల్లి అప్పారావు, జయరాం,పప్పు ఈశ్వరరావు, పడాల గుర్నాథరావు, మూర్తి శ్రీను.సర్పంచులు, ఎంపీటీసీలు, పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద సిహెచ్ఓల సమ్మె



**రాజమండ్రి, (విశాఖ సమాచారమ్):-** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కలెక్టరేట్ వద్ద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిహెచ్ఓలు సమ్మె చేపట్టారు. వీరికి మద్దతుగా నిలిచారు.

రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాలుగా పనిచేస్తున్న సిహెచ్వోలు గోడు వినాలంటూ సమ్మె చేపట్టారు. ఈనెల 15వ తేదీ నుండి దశలవారీగా చేస్తూ, 24,25 తేదీలలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద పెద్ద నిరసన తెలియజేశారు. అయినప్పటినుండి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు. కావున ప్రతి జిల్లాలోని కలెక్టరేట్ వద్ద నిరసన సమ్మె కొనసాగిస్తున్నారు గ్రామాల్లోని గిరిజన ప్రాంతాల్లో సేవలందిస్తూ ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని మా న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుకుంటున్నారు.

## జిల్లా ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా వరప్రసాద్




**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** విజయవాడ లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో దాదాపు 25 జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నటువంటి సమావేశంలో అనకాపల్లి జిల్లా నుంచి తగరంపూడి వరప్రసాద్ (వడ్డాది అక్షర స్కూల్ ప్రిన్సిపాల్) ని అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గా అదే విధంగా కార్యదర్శి గా బొబ్బిలి మధు తో (చిడికాడ) లను హడక్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ హడక్ కమిటీ ఆధ్వర్యంలో అతి త్వరలో జిల్లా లో మొత్తం అన్ని ప్రాంతాలు పర్యటించి పూర్తిగా స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సుబ్రమణ్య రాజు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సింహాచలం, అప్పా కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర గౌరవం అధ్యక్షుడు యం.జనార్దన అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి నీ శాలువ, పూలమాలలతో సత్కరించారు.

## శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవంకి హాజరైన కొప్పిశెట్టి దంపతులు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఉద్దండపురం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవంకి సతీసమేతంగా విచ్చేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ , హేమ దంపతులకి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు, కూటమి పార్టీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పొడగట్ల రమణ, బొల్లం రమణ, అమలకంటి హరికృష్ణ, తుమ్మల శ్యామ్ కిషోర్, పొడగట్ల వీర, పొడగట్ల బుల్లిబాబు,పాలూరి సత్యశ్రీను,కుర్ర అర్జియ్య, వెలగా శ్రీను,బొడ్డా రాజు, పేకేటి చిన్న రాజారావు,తుమ్మల వెంకటరమణ, చంద్రగిరి రమణ,తుమ్మల లక్ష్మణరావు , వెలంశెట్టి శ్రీను,వంగలపూడి రమణ, తుమ్మల గోవిందు ,పొడగట్ల వీరబాబు, కీర్తి గోవిందు, తుమ్మల నానాజీ,కొంతం రమణ, పేకేటి రాము, వెలంకాయల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబెర్ కూడా కానీ వారు వైఎస్సార్ సీపీపై విమర్శలు చేయడం సిగ్గుచేటు

### ఏ పదవి ఉందని ట్రాన్స్ఫార్మర్ ఓపెన్ చేసారు
### నక్కపల్లి లో మీ పరపతి ఏంటో అందరికి తెలుసు....!



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** నక్కపల్లిలో ప్రతి సారి 11సీట్లు వచ్చాయంటూ మాట్లాడుతున్న నక్కపల్లి టిడిపి నాయకులు లో గత 20 ఏళ్లలో నక్కపల్లి మండల కేంద్రం లో ఏ పదవి గెలిచారో ఏ పదవిని గెలిపించారో చెప్పాలని కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ సవాల్ విసిరారు.కనీసం వార్డు మెంబెర్ కూడా కానీ వాళ్ళు ట్రాన్స్ఫార్మర్ ఎలా ఓపెన్ చేస్తారాని అని ప్రశ్నించారు.మంత్రిని డమ్మీ చేసి ఏ పదవులు లేని వారు ప్రభుత్వం నిధులతో నిర్మించిన పథకాలను ఓపెన్ చేసే దుస్థితి కి టిడిపి దిగ జారిపోయిందన్నారు.ఎస్ సి సామజిక వర్గానికి చెందిన మహిళా మంత్రి కావడం తో ఆమె తో కాకుండా వార్డు మెంబెర్ కూడా కానీ ప్రోటో కాల్ లేని వారే టిడిపి లోసంఖుస్థాపన ప్రారంభోత్సవాలు పెత్తనం చేస్తున్నారన్నారు. వైఎస్ అర్ సి పి ని విమర్శించే ముందు మీ స్థాయి మీ పార్టీ స్థాయి ఏంటో తెలుసుకుని మాట్లాడాలన్నారు. సింగల్ గా పోటీ చేసి 151 సీట్లు తో అధికారం దక్కించుకున్న ఘనత వైఎస్ అర్ సిపి దన్నారు. మూడు పార్టీ లు కల్సినా ఘోరంగా ఓడిపోయినా చరిత్ర మీదన్నారు. మంగళ గిరి లో లోకేష్ ని అక్కడ ప్రజలు ఓడించేసారన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.పొత్తు లేకుండ ఎన్నికల్లో పోటీ చేసే సత్తా లేని వాళ్ళు కూడా వైఎస్ అర్ సి పి ని విమర్శలు చేయడం సిగ్గు చెటన్నారు. జనసేన మద్దత్తు లేకపోతే టిడిపి కను మరువయ్యేదాన్నారు. మీకు మీ పార్టీ కి దమ్ముంటే అసెంబ్లీ ని రద్దు చేసి సింగల్ గా పోటీ చేసి అధికారం లోకి రావాలని సవాల్ విసిరారు.అమ్మ వడి నాన్న తడి అని విమర్శలు చేస్తున్నారు అదే పథకానికి పేరు మర్చి తల్లికి వందనం అని ఇస్తామని చెబుతున్నారు. తల్లికి వందనం ఇవ్వకుండా నాన్న కి ఇందనం మాత్రం ఫుల్ గా ఇస్తున్నారన్నారు. విమర్శలు చేయడానికి సిగ్గు పడాలన్నారు. కౌంటర్స్ ఇవ్వడానికి మేము కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. భయపడే ప్రసక్తే లేదన్నారు. గత మూడు దశాబ్దాలు గా మండల కేంద్రం లో సర్పంచ్ ఎంపీ టిసి పదవులు గెలియించుకుంటున్న సత్తా కలిగి ఉన్నామన్నారు.వైఎస్ అర్ సి పి పై చౌక బారు విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెప్తా మన్నారు. గత టిడిపి ప్రభుత్వం లో టిడిపి కార్యకర్తలకి పచ్చ చొక్కా తోడిగిన వారికే పథకాలు ఇచ్చేరాన్నారు. కరోనా సమయం లో ప్రజల్ని ఆదు కున్న ఘనత జగన్ ప్రభుత్వానిదే నన్నారు. పొడగట్ల పాపారావు, మనిరాజు, వెంకటేశ్వరావు, బచ్చల రాజు, బచ్చల దొరబాబు, ఈశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులపై అక్రమ కేసులు సరికాదు

## నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్




**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** నిజా నిజాలు తెలుసుకోకుండా మాకవరపాలెం వైసిపి నాయకులపై సోమవారం అక్రమంగా కేసు పెట్టడం సరికాదని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. అడ్డరోడ్డులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, 2019లో జరిగిన సంఘటనకు 2025లో కేసు పెట్టడం అన్యాయమన్నారు. ట్విట్టర్ లో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు ఒక వ్యక్తి ఫిర్యాదు చేస్తే, నిజానిజాలు తెలుసుకోకుండా వైసిపి నాయకులపై కేసు పెట్టారన్నారు. ఆ సంఘటనకు సంబంధించిన వీడియోను ఆయన విలేకరులకు చూపించారు. ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, సూపర్ సిక్స్ వాగ్దానాలు నెరవేర్చడానికి కృషి చేయాలని, కక్ష సాధింపు చర్యలు మాని, మంచి పరిపాలన అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అరెస్టయిన వైసీపీ నాయకులకు న్యాయపరంగా అండగా ఉంటామని అన్నారు.

# టిడిపి గ్రామ శాఖ అధ్యక్ష ఎన్నికలు నాలుగు ఏకగ్రీవం




**వి.మాడుగుల,(విశాఖసమాచారమ్):** మండలంలో నాలుగు పంచాయతీల్లో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శిలుగా నాలుగు గ్రామాలలో ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. మంగళవారం జాలంపల్లి పంచాయతీ గ్రామ శాఖ అధ్యక్షులుగా బాణం భీమలింగేశ్వర రావు కార్యదర్శిగా బచ్చల కన్నయ్య దొర ఎల్ పొన్న వోలు గ్రామ శాఖ అధ్యక్షులుగా యాన్నం శెట్టి సత్య రావు కార్యదర్శిగా గండి పడాల రమేష్ బాబు జంపన గ్రామ శాఖ అధ్యక్షులుగా యన్నం శెట్టి కొండలరావు కార్యదర్శిగా రాకోటి చిన్నోడు సత్య వరం గ్రామ శాఖ అధ్యక్షులుగా జెర్రిపోతులు సూర్యనారాయణ కార్యదర్శిగా జాజులు శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు,చైర్మన్ పుప్పాల అప్పలరాజు క్లస్టర్ ఇంచార్జ్ బీశెట్టి శ్రీనివాసరావు పుప్పాల రమేష్ ఉందూరు దేవుడు ఈ కమిటీ ఆధ్వర్యంలో ఈ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్ను కో బడ్డారు ఈ కార్యక్రమంలో పుప్పాల అప్పలరాజు బి సెట్ శ్రీనివాసరావు కొందూరు దేవుడు అద్దేపల్లి జగ్గారావు పుప్పాల రమేష్ మాడుగుల మండల యాదవ సంఘం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పల్లా నాయుడు మరియు గ్రామంలో గల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పౌర్ణమి సేవా సంస్థ సేవలు అభినందనీయం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** పట్టణంలో ప్రసిద్ధి చెందిన పౌర్ణమి సేవా సంస్థ ఆధ్వర్యంలో నెల రోజులు పాటు జరిగిన ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతులు మంగళవారం ఘనంగా ముగి సాయి. పౌర్ణమి సంస్థ వ్యవస్థాపకులు టీడీపీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ నారాయణ రావు ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ అధ్యాపకులను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ , జనసేన నియోజకవర్గ ఇంచార్జీ భీమరశెట్టి రాంకీ సత్కరించారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ విజయకుమార్ , తెలుగుదేశం పార్టీ నాయకులు పచ్చి కోరు రాము, బొలిశెట్టి శ్రీనివాసరావు, ఎంపిటిసి బీసెట్టి నాగేశ్వరరావు, చెక్కల శ్రీనివాస రావు, పౌర్ణమి సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రైళ్ల రద్దు.. దారి మళ్లింపు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లో చేపట్టే భద్రతాపరమైన పనుల నేపథ్యంలో పలు రైళ్లు రద్దు చేయడంతో, మరికొన్నింటిని దారి మళ్లించి నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

మే 27, 28, జూన్ 18, 19 తేదీల్లో విశాఖ- న్యూఢిల్లీ- విశాఖ (20805-20806), మే 23, 26, జూన్ 16 తేదీల్లో విశాఖ- హజ్రత్ నిజాముద్దీన్(12803), మే 25, 28, జూన్ 18 తేదీల్లో హజ్రత్ నిజాముద్దీన్- విశాఖ (12804) రైళ్లు రద్దు చేయనున్నారు.

మే 22 నుంచి 28 వరకు విశాఖ- ఎల్‌టీటీ- విశాఖ (18519-18520) రైళ్లు పగిడిపల్లి, గుంటూరు, విజయవాడ మీదుగా, మే 27, 28 తేదీల్లో షాలిమార్- హైదరాబాద్ (18045), సీఎస్‌టీ ముంబయి- భువనేశ్వర్- సీఎస్‌టీ (11019-11020), 28, 29 తేదీల్లో హైదరాబాద్- షాలిమార్ (18046), మే 28న షాలిమార్- సికింద్రాబాద్ (22849), మే 22, జూన్ 19 తేదీల్లో విశాఖ-గాంధీధామ్ (20803), మే 25, జూన్ 22 తేదీల్లో గాంధీధామ్- విశాఖ (20804), మే 25, జూన్ 15 తేదీల్లో పూరీ- ఓఖా (20819), మే 28, జూన్ 18 తేదీల్లో ఓఖా- పూరీ (20820) రైళ్లను లకోలి, రాయ్‌పూర్, నాగ్‌పూర్ మీదుగా దారి మళ్లించనున్నారు. మే 29న విశాఖ- సికింద్రాబాద్ (20833) వందేభారత్ 1.15 గంటలు ఆలస్యంగా బయలుదేరనుంది.

మే 24, 28 తేదీల్లో విశాఖ- హైదరాబాద్ (12727), విశాఖ- మహబూబ్‌నగర్ (12861), మే 24, 25, 26 తేదీల్లో భువనేశ్వర్- సీఎస్‌టీ ముంబయి (11020), షాలిమార్- హైదరాబాద్ (18045) రైళ్లకు మహబూబాబాద్ హాల్ట్‌ను తాత్కాలికంగా రద్దు చేయనున్నారు.

# ఆచార్యా ఎన్. జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ వజ్రోత్సవం లో పాల్గొనాలి

## కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాజ కుమార్ జిల్లా రైతులకు పిలుపు



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):** ఆచార్యా ఎన్. జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ వజ్రోత్సవం (డైమండ్ జూబ్లీ) హాజరు కావాలని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాజ కుమార్ ఒక ప్రకటనలో జిల్లా రైతులకు పిలుపునిచ్చారు. ఆచార్యా ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయము ఆవిర్భావం చెంది (1962 -2024 ) 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుంటూరు సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాం ఫారంలో ఈ నెల 29, 30 తేదీలలో వజ్రోత్సవం వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా చిన్న కమతాల్లో సుస్థిరమైన నికర ఆదాయం పొందగలిగే సాంకేతిక పరిజ్ఞానంపై సదస్సు జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రైతులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొంటారన్నారని రైతు సదస్సుతో పాటు వివిధ వ్యవసాయ అనుబంధ శాఖల సాంకేతికతను ప్రదర్శించడానికి స్టాళ్లు ఏర్పాటు చేస్తారన్నారు. ఈ వజ్రోత్సవం లో లాభదాయకమైన సుస్థిరమైన వ్యవసాయం, సన్న కారు ముఖ్యంగా చిన్న రైతులకు ఉపయోగపడే విధంగా ఉంటుందని చెప్పారు. మన అనకాపల్లి జిల్లాలో అధికంగా చిన్న, సన్నకారు రైతులు ఎక్కువగా ఉంటారు కనుక ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలిసిందిగా కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాజ కుమార్ కోరారు.

# మ్యుటేషన్ల ప్రక్రియ జాప్యం చేస్తే ఉపేక్షించను

## పివిటిజిలకు నివాస ధృవ పత్రాలు : జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



**పాడేరు, (విశాఖ సమాచారమ్):-** మ్యుటేషన్ ప్రక్రియ జాప్యం చేస్తే ఉపేక్షించనని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. భూముల సర్వే సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి 22 మండలాల రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులతో వీడియో కార్ఫరెస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ కార్య క్రమాలను పక్కాగా అమలు చేయాలని చెప్పారు. వ్యవసాయ భూములకు నీటి వినియోగం చేసే చోట నీటి పన్నులను వసూళ్ళ చేయాలని ఆదేశించారు. 26 వేల మందికి పివిటిజిలకు ఆధార్ కార్డులు జారీ చేయవలసి ఉందన్నారు. త్వరగా ఆధార్ కార్డులు జారీ చేయడానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. 35 వేల ఆలస్య జనన దృ వీకరణ పత్రాలు జారీ చేయవలసి ఉందని పేర్కొన్నారు అదే విధంగా చిరునామా, జనన ధృవీకరణ, గుర్తింపు కార్డుతో కూడిన నివాస ధృవ పత్రాలను గ్రామ సచివాలయం నుండి జారీ చేయాలన్నారు.

**ప్రభుత్వ భూముల రక్షణ చర్యలు**

ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం జరుగుతోందని హైకోర్టు సీరియస్ గా ఉందన్నారు. ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూమలను సర్వే చేసి రిపోర్టు సమర్పించాలన్నారు. రెవెన్యూ అధికారులు, ఎంపిడి ఓలు, పంచాయతీ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి దురాక్రమణ చేసిన భూములను గుర్తించాలని చెప్పారు. ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు చేప్టాలని పేర్కొన్నారు.

మధ్యాహ్నం ఒంటి గంత నుండి జలపాతాల వద్ద పర్యాటకులను అనుమతించ వద్దని స్పష్టం చేసారు. గ్రామస్తులతో వి ఆర్ ఓలు, మహిళా పోలీసులు చర్చించి పర్యాటక జల పాతాల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ ( పర్చువల్ ) అసిస్టెంట్ కలెక్టర్ కనల చిరంజీవి నాగ వెంకట సాహిత్, డి ఆర్ ఓ కె. పద్మలత, ఎన్డీసి ఎం. వి. ఎస్. లోకేశ్వరరావు, సర్వే సహాయ సంచాలకులు కె. దేవేంద్రుడు, 22 మండలాల తాహశీల్దారులు సర్వేయర్లు, వి ఆర్ ఓలు తదితరులు పాల్గొన్నారు.


# మంచి పనులకు చేయూతనిద్దాం



**అచ్యుతాపురం:** మంచి పనులు చేసేవారిని ప్రోత్సహించి చేతనైన సాయం చేయాలని ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవలో అనాథ దివ్యాంగుల ఆశ్రమాన్ని భార్య జయశ్రీతో కలిసి గవర్నర్ సోమవారం సందర్శించారు. ఎవేకెనింగ్ గ్రూప్ సంస్థకు చెందిన ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఇక్కడికి వచ్చిన గవర్నర్ దంపతులకు దివ్యాంగ చిన్నారులు థింసా నృత్యంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు అందరితో పోటీపడేలా ఎదగడం గొప్ప విషయమన్నారు. మానసిక, శరీర వైకల్యం కలిగిన వారికి సాయం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. తాను విశాఖ ఎంపీగా పనిచేసిన సమయంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయించిన విషయం గవర్నర్ హరిబాబు గుర్తుచేశారు. విశాఖ కేంద్రంగా సేవలందిస్తున్న గురుదేవ్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు జగదీశ్‌బాబును అభినందించారు.

ప్రభుత్వ సహకారం లేకుండా కేవలం దాతల సాయంతోనే అనాథ దివ్యాంగుల కోసం ఇచ్ఛా ఫౌండేషన్ ద్వారా ఆశ్రమ నిర్వాహకురాలు మధు టుగ్‌నైట్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి రూ. 25 వేల నగదు సాయం అందించారు. ఎవేకెనింగ్ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు డి.వి.ఎస్.రాజు, వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, భాజపా నాయకులు గొంతిన భక్తసాయిరామ్, సన్యాసినాయుడు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఆయన బుద్ధి మాంద్యానికి నిదర్శనం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** పవన కళ్యాణ్ కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు డా విజయ్ చంద్ర ఘాటుగా జవాబు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ భారత దేశ ఆత్మ అని ఆ పార్టీ నాయకులు కర్మ యోగులని డా విజయ్ చంద్ర పేర్కొన్నారు.

మైకు కనపడితే చాలు నోటికొచ్చినట్టు వాగడం మానుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి విజయ్ చంద్ర హితవు పలికారు. మీడియా కనబడగానే కోతికి కొబ్బరికాయ దొరికినట్టు పవన్ ఫీల్ అవుతున్నారని అయన అన్నారు.

పవన్ కళ్యాణ్ తన నట భక్తులను, తెర భక్తులను చూసుకొని దేశభక్తులను అవమాన పరచే విధంగా మాట్లాడడం మానుకోవాలని విజయ్ చంద్ర పేర్కొన్నారు.

పవన్ కళ్యాణ్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం గురించి తెలియక విమర్శించి మాట్లాడుతున్నారని ఇకనైనా బుద్ధిహీనమైన వ్యాఖ్యలు మానుకోవాలని అయన అన్నారు.

చే గువీరా నుండి మొదలైన పవన్ పార్టీ ఆలోచనా ప్రస్థానం, వయా మాయావతి పాదాల స్పర్శ గుండా చివరికి ఎక్కడ ఎలా ముగిసిందో ప్రజాస్వామ్య వాదులు చర్చించు కొంటున్నారని అయన గుర్తు చేశారు. పవన్ బుద్ధి మాంద్యంతో చేసే బుద్ధిహీన వ్యాఖ్యలు మానుకొని దేశభక్తి గురించి కాంగ్రెస్ పార్టీ గురించి పాఠాలు చెప్పించు కోవాలని అయన సూచించారు.

# చెరువుల ఆక్రమణల గుర్తింపుకు సర్వే ప్రారంభం



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** నర్సీపట్నం మున్సిపాలిటీలోని పెద్ద బొడ్డేపల్లి మరియు బలిఘట్టం గ్రామాల్లో విస్తరించి ఉన్న పెద్ద బొడ్డేపల్లి చెరువు ఆక్రమణలు గుర్తించడానికి రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు మంగళవారం సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద బొడ్డేపల్లి సర్వేనెంబర్ 7లోనూ , మరియు బలిఘట్టం సర్వేనెంబర్ 1/2 లోనూ చెరువు ప్రాంతాన్ని సర్వే చేసి ఆక్రమణలు గుర్తించి చర్యలు తీసుకుంటామని నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణ తెలిపారు. కాగా మంగళవారం ప్రారంభమైన సర్వే కార్యక్రమాన్ని ఆర్డీవో వివి రమణ, నర్సీపట్నం తహసిల్దార్ ఎల్ రామారావు పరిశీలించి అధికారులకు తగిన సూచనలు అందించారు.

# నేడు డీఎస్సీ అభ్యర్థులు పాల్గొనాలి

## డీఎస్సీ సాధన కమిటీ మండల కన్వీనర్ మత్స్యరాస నారాయణరాజు

**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** మండల కేంద్రంలో డీఎస్సీ అభ్యర్థులు సమావేశం అయ్యారు. ఈ సమావేశం సందర్భంగా మత్స్యరాస నారాయణరాజు మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన డీఎస్సీ నోటిఫికేషన్లో తీవ్ర అన్యాయానికి గురైన అభ్యర్థులు వివిధ కోచింగ్ సెంటర్స్ లోను, స్టడీ రూమ్స్ లోనూ డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్న ప్రతి ఒక్కరు 30వ తేదీన ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి హాజరు అవ్వాలని తెలిపారు. కనీస పోస్టులు లేకుండా డీఎస్సీకి ప్రిపేర్ అవడం అభ్యర్థుల అవివేకమని తెలిపారు. జీవో నెంబర్ 3 కేవలం ఉపాధ్యాయుల పోస్టులకే పరిమితం కాదని ,షెడ్యూల్ ప్రాంతంలో తీసే ప్రతి నోటిఫికేషన్ లో వర్తిస్తుందని తెలిపారు. గిరిజన ప్రాంతంలో 100% ఉద్యోగ రిజర్వేషన్ కల్పించాలని, గిరిజన ప్రాంత పోస్టు మెగా డీఎస్సీలో మినహాయించాలని తెలిపారు. గత ఐదు సంవత్సరాలు జీవో నెంబర్ 3 ద్వారా అవగాహన కల్పించినప్పటికీ కొంతమంది తప్పుదోవ పట్టించడం వల్ల నేటి నిరుద్యోగులు ముందుకు రాలేదన్నారు. ఈ మెగా డీఎస్సీలో పోస్టుల సంఖ్య చూశాక ప్రతి ఒక్కరికి అర్థమవుతుందన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం ఉన్నటువంటి ఐటీడీఏ ను ముట్టడి చేసి ప్రభుత్వానికి తెలియపరచాలన్నారు. గ్రామస్థాయి నుండి చదువుకున్న నిరుద్యోగ పాల్గొనాలని, ప్రజా సంఘాలు, తల్లిదండ్రులు కూడా ఈ విషయంలో స్పందించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో డీఎస్సీ సాధన కమిటీ కో కన్వీనర్ పాంగి మత్యరాజు, డిఈడి అభ్యర్థులు ఉమామహేష్, నాగేంద్ర, గణేష్, పండు ఫార్మసిస్ట్ కామేష్, పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలి

**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** వివిధ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు అందే ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. లబ్దిదారులు సంతృప్తి చెందే విధంగా ఈ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సూచించారు. నిర్ణీత గడువు లోగానే సమస్యలకు పరిష్కారం చూపించాలని స్పష్టం చేశారు.

గౌరవ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి కార్యాలయానికి, నారా లోకేష్, ఇతర మంత్రుల కార్యాలయాలకు జిల్లానుంచి అందిన దరఖాస్తులపై కలెక్టర్ తమ కార్యాలయంలో మంగళవారం సుదీర్ఘంగా సమీక్షించారు. మొత్తం 10 వినతులను ఈ సందర్భంగా పరిశీలించారు. ఫిర్యాదుదారులను తమ ఛాంబర్‌కు రప్పించి, వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. వారివద్దనున్న సంబంధిత పత్రాలను పరిశీలించారు. ఆ ఫిర్యాదులకు సంబంధించి రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు ఇప్పటివరకు తీసుకున్న చర్యలను ఆరా తీశారు. సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన రెవెన్యూ అధికారులపై ఈ సందర్భంగా కలెక్టర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి అక్కడికక్కడే పలు ఆదేశాలను జారీ చేశారు.

# కేజీబీవీ అదనపు భవనం నిర్మాణం కొరకు శంకుస్థాపన

**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** మండలంలో నీ గర్నెకం గ్రామ పంచాయతీలో కేజీబీవీ స్కూల్లో ఇంటర్మీడియట్ అదనపు తరగతులు బిల్డింగ్ నిర్మాణం కొరకు చోడవరం శాసనసభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు అనుమతి చేయించిన రూ. ఒక కోటి 43 లక్షల రూపాయలుకు మంగళవారం శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో కె ఎస్ ఎన్ ఎస్ రాజు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు రాజన కొండ నాయుడు కేజీబీవీ స్కూల్ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు మరియు రావికమతం సర్పంచ్ గంజి మోదినాయుడు, ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, గొంప ఎంపీటీసీ గంజి సూర్యనారాయణ, మరుపాక ఎంపిటిసి ముచ్చ. సూర్యనారాయణ, మోడల్ స్కూల్ చైర్మన్ కే రాజు, జెర్రీపోతుల రాంబాబు, రౌతు సత్తిబాబు, బంటు శ్రీనివాసరావు,కేశంశెట్టి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ సోషల్ అవార్డులకు ఎంపికైన తల్లి, తనయ



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ వరల్డ్ వైడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అందించే ఇంటర్నేషనల్ సోషల్ అవార్డులకు నర్సీపట్నం ప్రాంతానికి చెందిన తల్లి కూతుళ్లు కలగర్ల నాగజ్యోతి, కలగర్ల సాహితీ ఎంపికయ్యారు. విద్యారంగంలో, క్రీడారంగంలో, సామాజిక సేవలో చేసిన సేవకు కలగర్ల నాగజ్యోతి ఎంపిక కాగా, సాహస బాలికగా, జల యోగాసనాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచినందుకు కలగర్ల సాహితీని ఈ అవార్డులకు ఎంపిక చేశారు. ఈనెల 30న విశాఖపట్నం లైబ్రరీ హాల్ లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డులను వీరికి అందజేయనున్నారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ, అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. భవిష్యత్తు కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు.

## నక్కపల్లిలో ట్రాక్టర్ ను ఢీ కొట్టిన లారీ ట్యాంకర్

# ఒకరు మృతి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** నక్కపల్లి వారపు సంత వద్ద హైవేపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పశువుల కాపరి సత్తిబాబు (38) మృతి చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయ పడ్డారు. ట్రాక్టర్ ను వెనుక నుంచి లారీ ట్యాంకర్ ఢీకొట్టడంతో ట్రాక్టర్ రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ ఘటనలో పక్కనే మేకలు మేపుతున్న కాపరి సత్తిబాబు మృతి చెందాడు. ట్రాక్టరు పై ఉన్న నాగేంద్ర, పి.భాస్కరరావు, రమణ తీవ్రంగా గాయపడ్డారు.

2nd pages11.qxd 4/29/2025 9:11 PM Page 8






# ఐపీఎల్‌లో వైభవ్ రికార్డు.. కొడుకు క్రికెట్ కల కోసం పొలం అమ్మేసిన తండ్రి

**ఇంటర్నెట్ డెస్క్:** 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ) ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించాడు. అత్యంత పిన్నవయసులో శతకం బాదిన క్రికెటర్‌గా అవతరించాడు. కేవలం మూడో ఇన్నింగ్స్‌లోనే ఈ ఘనత సాధించడం విశేషం. నెట్స్‌లో ఒక రోజుకు 600 బంతులను ప్రాక్టీస్ చేసేవాడు. అయితే, అతడి క్రికెట్ కెరీర్ వెనక వైభవ్ తండ్రి శ్రమ ఉందనేది కాదనలేని సత్యం. వైభవ్ క్రికెట్ కలను నెరవేర్చేందుకు తనకున్న పొలాన్ని కూడా అమ్మేసినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ప్రపంచ రికార్డు సృష్టించడంతో వైభవ్ తల్లిదండ్రులకు ఇంతకుమించిన ఆనందం మరేదీ ఉండదు.

బిహార్‌కు చెందిన సంజీవ్ సూర్యవంశీ క్రికెటర్ కావాలని అనుకొనేవాడు. అయితే, కుటుంబ బాధ్యతల కోసం ఆటకు దూరం కావాల్సి వచ్చింది. అందుకే తన కొడుకు వైభవ్‌ను ప్రోత్సహించాడు. 2011లో జన్మించిన వైభవ్ 12 ఏళ్లకే అండర్-19 యూత్ టెస్టుమ్యాచులో సెంచరీ సాధించాడు. దీంతో రాహుల్ ద్రవిడ్ దృష్టిలో పడటంతో ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ.1.1 కోట్లకు దక్కించుకున్నారు. ఆడిన తొలి మ్యాచ్‌లో మొదటి బంతినే సిక్స్‌గా మలిచిన అతడు తన ఉద్దేశం ఏంటో బలంగా చాటిచెప్పాడు.



ఇప్పుడు సెంచరీ సాధించిన వైభవ్ క్రికెట్ జర్నీ గురించి కోచ్ మనీశ్ ఓజా ఆసక్తికర విశేషాలను వెల్లడించారు.

**తొమ్మిదేళ్ల వయసు నుంచి..**

బిహార్‌లోని సమస్తిపుర్ నుంచి పట్నా వరకు దాదాపు 100 కి.మీ. ప్రయాణించి మరీ ప్రాక్టీస్‌కు వచ్చేవాడు. అప్పుడు అతడి వయసు తొమ్మిదేళ్లు మాత్రమే. "నా దగ్గరకు వచ్చేటప్పటికి వైభవ్ వయసు తొమ్మిదేళ్లు. రోజు మార్చి రోజు వంద కి.మీ.లు ప్రయాణించి మరీ వచ్చేవాడు. ఉదయం 7.30 గంటలకు మొదలుపెట్టి సాయంత్రం వరకు ప్రాక్టీస్ చేసేవాడు. ఆ తర్వాత ఇంటికి వెళ్లేవాడు. ఇదే షెడ్యూల్‌ను దాదాపు నాలుగేళ్లపాటు పాటించేవాడు. బిహార్‌లో అతడికి మంచి పేరు వచ్చింది. దీని వెనక వైభవ్ తల్లిదండ్రులదే కీలక పాత్ర. అతడి తల్లి వేకువజామున 4 గంటలకు లేచి ఆహారం సిద్ధం చేసేవారు. వైభవ్‌ను తండ్రి సంజీవ్ ట్రైనింగ్‌లు, మ్యాచుల కోసం తీసుకొచ్చేవారు. మేం కేవలం కోచ్‌లుగా ఉన్నామంతే. ప్రతి విషయంలోనూ తల్లిదండ్రుల ప్రోత్సాహం అతడిని ముందుండి నడిపించింది.

**చాలా సంతోషంగా ఉంది: వైభవ్ అంకుల్ రాజీవ్ కుమార్**

"మా గ్రామస్థులంతా చాలా సంతోషంగా ఉన్నారు. ఇది మా జిల్లా, మా రాష్ట్రంతోపాటు దేశమంతా గర్వపడుతోంది. వైభవ్ తండ్రి కూడా క్రికెట్ ప్లేయర్. కాబట్టి, అతడి కుమారుడిని కూడా మైదానంలో చూడాలనేదే కోరిక. అందుకోసం చాలా కష్టపడ్డాడు" అని సంజీవ్ సోదరుడు రాజీవ్ వెల్లడించారు. 'నేను ఇప్పటికే వైభవ్‌తో మాట్లాడా. కంగ్రాట్స్ చెప్పా. అతడికి మూడేళ్లు ఉన్నప్పటినుంచే ఆటపై ఆసక్తి ఉండేది. అతడు మరిన్ని విజయాలు సాధించాలని దేవుడిని ప్రార్థిస్తున్నా" అని వైభవ్ బామ్మ ఉషా సింగ్ తెలిపారు.

# ఐపీఎల్‌లో ఇకపై 94 మ్యాచులు.. బీసీసీఐ సంచలన నిర్ణయం

ఐపీఎల్ మ్యాచుల విషయంలో భారత క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. మ్యాచుల సంఖ్యను ఒకేసారి పెంచేసిందట. ఇకపై ప్రతి సీజన్‌లో ఎన్ని మ్యాచులు జరగనున్నాయో ఇప్పుడు చూద్దాం..

కాసులు పంట కురిపించే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను ఘనంగా నిర్వహిస్తూ శభాష్ అనిపించుకుంటోంది భారత క్రికెట్ బోర్డు. ఈ లీగ్‌తో పేరు, ప్రఖ్యాతులతో పాటు దండిగా ఆదాయం సమకూర్చుకుంటోంది. అలాంటి బీసీసీఐ క్యాష్ రిచ్ లీగ్ విషయంలో మరో సంచలన నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. ఐపీఎల్ మ్యాచుల సంఖ్యను భారీగా పెంచాలని డిసైడ్ అయిందట. మరి.. ఇకపై ప్రతి సీజన్‌లో ఎన్ని మ్యాచులు ఆడనున్నారు.. బోర్డు తీసుకున్న నిర్ణయాలు ఏంటనేది ఇప్పుడు చూద్దాం..

ఐపీఎల్ మ్యాచులను 74 నుంచి 94కు పెంచాలని భావిస్తోంది బీసీసీఐ. ఈ విషయంపై ఓ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ హింట్ ఇచ్చారు. అయితే ఈ



నిర్ణయం అమల్లోకి రావడానికి ఇంకా సమయం పడుతుందన్నారు. ఐపీఎల్-2028 నుంచి ప్రతి సీజన్‌లో 94 మ్యాచులను నిర్వహించే అవకాశాలు ఉన్నాయని అరుణ్ ధుమాల్ రివీల్ చేశారు. మీడియా హక్కులకు సంబంధించి అప్పుడే మార్పులు జరుగుతాయని.. అందుకే మ్యాచుల సంఖ్యను కూడా అప్పటినుంచి పెంచాలని అనుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.


**ప్లేయర్లకు కష్టమే..**

ఐపీఎల్ మ్యాచుల సంఖ్య పెరగడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే టోర్నీని నెలన్నర పాటు నిర్వహిస్తున్నారు. మ్యాచుల సంఖ్య పెరిగితే షెడ్యూల్ కూడా ఎక్స్‌టెండ్ అవుతుంది. ఎక్కువగా డబుల్ హెడర్స్ పెడతారా.. లేదా.. రోజుల సంఖ్య పెంచి మ్యాచులు నిర్వహిస్తారా అనేది అరుణ్ ధుమాల్ క్లారిటీ ఇవ్వలేదు. అయితే ఎలా చేసినా గానీ మరిన్ని గేమ్స్ ఆడటం వల్ల ప్లేయర్లపై మరింత భారం పడటం ఖాయం. మానసికంగా, శారీరకంగా వాళ్లు అలసిపోతారు. దీని వల్ల వాళ్ల ఇంటర్నేషనల్ కెరీర్ మీదా ప్రభావం పడే చాన్స్ ఉంది. అలాగే మ్యాచుల సంఖ్య పెంచితే ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్ (ఎఫ్‌టీపీ)లో మార్పులు జరగక తప్పదు. మరి.. ఈ విషయంలో బీసీసీఐ ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటుందో చూడాలి.

# అభిమానికి క్షమాపణలు చెప్పిన ప్రీతి జింటా.. ఎందుకంటే..

**ఇంటర్నెట్ డెస్క్:** బాలీవుడ్ నటి ప్రీతి జింటా ఓ అభిమానికి క్షమాపణలు చెప్పారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ప్రీతి ) ఎక్స్‌లో అభిమానులతో ముచ్చటించారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే ఓ అభిమాని 'మీరు భాజపాలో చేరుతున్నారా?' అని అడగ్గా.. దానికి ప్రీతి కాస్త కఠినంగా సమాధానమిచ్చారు. దీంతో నెట్టింట ఆమె తీరుపై విమర్శలు ప్రారంభమయ్యాయి. తాజాగా ఆ ప్రశ్న అడిగిన అభిమానికి ప్రీతి క్షమాపణలు చెప్పారు.

'కొన్ని రోజుల క్రితం మీరు చేసిన పోస్ట్ చూస్తుంటే భవిష్యత్తులో భాజపాలో చేరతారేమో అనిపిస్తుంది. రాజకీయాల్లోకి వస్తారా?' అని అడగ్గా.. దానికి ప్రీతి



సమాధానమిస్తూ.. "సోషల్ మీడియాతో వచ్చే ఇబ్బంది ఇదే. ప్రతిఒక్కరూ మనల్ని జడ్జ్ చేస్తారు. నేను గతంలో చెప్పినట్లు దేవాలయాలకు, కుంభమేళాలకు వెళ్తే దాని అర్థం భాజపాలో చేరతానని కాదు. విదేశాల్లో ఉన్న సమయంలో దేశం విలువ నాకు తెలిసింది. అందరి కంటే నేను ఇప్పుడు భారత్‌ను, భారతీయ సంస్కృతిని ఎక్కువగా గౌరవిస్తున్నాను" అని అన్నారు. ఈ చిన్న ప్రశ్నకు ఇంత కఠినంగా జవాబివ్వాలా అని కొందరు విమర్శించారు. దీంతో తాజాగా ఆమె క్షమాపణలు చెప్పారు.

"నా సమాధానం మీకు కఠినంగా అనిపిస్తే నన్ను క్షమించండి. మీ ప్రశ్న చూసి అసహనానికి గురయ్యాను. నేను విదేశాల్లో ఉంటున్నందుకు నా పిల్లలు భారతీయతను మర్చిపోకూడదు కదా..! అందుకే వారికి దేశ గొప్పతనం తెలియాలని దేవాలయాలకు తీసుకెళ్తాను. దురదృష్టవశాత్తూ నేను ఈ విషయంలో ప్రతిసారీ విమర్శలు ఎదుర్కొంటున్నాను. దీన్ని రాజకీయం చేస్తున్నారు. అందుకే అలా మాట్లాడాను. మీరంటే నాకు ఎప్పుడూ గౌరవమే" అని ఆ అభిమానికి వివరణ ఇచ్చారు.

# బన్నీ.. అట్లీ.. హీరోయిన్ ఎవరో తెలుసా..



అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనుంది. ఇటీవల అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. దీనికి సంబంధించిన గింప్స్‌ను విడుదల చేశారు. ముంబైలో చడీచప్పుడు కాకుండా షూటింగ్ షురూ చేసినట్టు టాక్. ఈ అయితే ఈ చిత్రంలో ముగ్గురు హీరోయిన్‌లకు అవకాశం ఉందని తెలిసింది. జాన్వీ కపూర్ పేరు ముందు నుంచీ గట్టిగా వినిపిస్తోంది. మృణాల్ ఠాకూర్‌నీ కథానాయికగా ఎంచుకొన్నారని వార్తలొచ్చాయి. ఇప్పుడు మూడో హీరోయిన్ పేరు బయటకు వచ్చింది. ఇందులో మూడో హీరోయిన్‌గా అనన్యా పాండే ఎంపికైనట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.



విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్ద పీట వేస్తున్న చిత్రమిదని ప్రకటన రోజు విడుదల చేసిన వీడియోతో అర్థమైంది. అంతర్జాతీయ గ్రాఫిక్స్ సంస్థలు ఈ సినిమా కోసం పని చేస్తున్నాయి. ఇందులో కథ ప్రకారం బన్నీ డ్యూయల్ రోల్‌ఓల కనిపిస్తారని మొదటి నుంచీ టాక్ నడుస్తోంది. సన్‌పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. దాదాపు రూ.600 కోట్లకుపైగానే పెట్టుబడి పెడుతున్నట్టు కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.

# క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ ఉపాధి అవకాశాలలో ప్రత్యేక రిజర్వేషన్

## ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ బాలం పడాల్



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):-** క్రీడలలో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో ప్రత్యేక రిజర్వేషన్ పొందవచ్చునని ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కె బాలం పడాల్ అన్నారు. చింతపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతరను పురస్కరించుకొని నిర్వహించిన ముత్యాలమ్మ షటిల్ కప్ టోర్నమెంట్ విజేతలకు ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దురియ హేమంత్ కుమార్, పసుపులేటి వినాయకరావు, ఇతర సభ్యులతో కలిసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ క్రీడా పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి 79 క్రీడా (జట్లు) బృందాలు హాజరుకాగా ప్రథమ స్థానం భీమిలి, ద్వితీయ స్థానం లంబసింగి క్రీడాకారులు సొంతం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రదమ స్థానం దక్కించుకున్న క్రీడాకారులకు ఆదివాసీ ట్రస్టు చైర్మన్ ఆర్థిక సహకారంగా రూ.25వేల నగదుతో పాటు, జ్ఞాపిక ను అందజేశారు. ద్వితీయ స్థానం క్రీడాకారులకు స్థానిక ఎంపీపీ కోరాబు అనుషదేవి, జెడ్పీటీసీ స భ్యుడు పోతురాజు బాలయ్య ఆర్థిక సహకారంగా రూ.15వేల నగదు. జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ ట్రస్టు చైర్మన్ బాలం పడాల్ మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్ పొందవచ్చన్నారు. జాతర సందర్భంగా ప్రజలకు ఎటువంటి దాహార్తి సమస్య తలెత్తకూడదనే సదుద్దేశంతో జాతరలో పలు చోట్ల భక్తుల కోసం తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ట్యాంక్ లు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ ట్రస్టు సేవలను గుర్తించిన ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను ఉత్సవ కమిటీ దుస్సాలువాతో ఘనంగా సత్కరించి ముత్యాలమ్మ అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మెడికల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పసుపులేటి లక్ష్మణరావు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దురియా హేమంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి పసుపులేటి వినాయక రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెదిరెడ్ల బేతాళుడు. క్రీడల నిర్వాహకులు ఏ ఈ కె జ్యోతిబాబు.తదితరులు పాల్గొన్నారు.

# ఎదురు కాల్పుల ఘటనలో మావోయిస్టు సామాగ్రి స్వాధీనం

**కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని కాకులమామిడి, కంఠారం గ్రామాల సమీపంలో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల ఘటనపై ఎస్పీ అమిత్ బర్దార్ మంగళవారం వివరాలు వెల్లడించారు. మావోలు సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు తమ బలగాలు కూంబింగ్ చేస్తుండగా, 15మంది మావోలు కాల్పులు జరిపారన్నారు. పోలీసులు ఎదురు కాల్పులు జరపడంతో మావోలు పరారయ్యారన్నారు. ఈ ఘటనలో ఎస్ ఎల్ ఆర్ మ్యాగజైన్,



ఆధునిక కమ్యునికేషన్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు.

# పేదరిక నిర్మూలనలో మార్గదర్శిలను గుర్తించండి

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** పేదరిక నిర్మూలన లో బాగాంగ మార్గదర్శిలను గుర్తించలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. మంగళవా రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టత్మాకంగా తీసుకున్న పేదరిక నిర్మూలన "మార్గదర్శి-బంగారు కుటుంబం పి4 జీరో పోవర్టీ" కార్యక్రమం పై నియోజకవర్గ/ మండల ప్రత్యేక అధికారులు మరియు ఎంపీడీఓల మున్సిపాల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు పి 4 సర్వే ద్వారా గూర్తించిన అట్టడుగు వర్గంలో ఉన్న 20 శాతం కుటుంబాలను ఆదుకోవడం కోసం సమాజంలో సేవ దృక్పథం కలిగిన మార్గదర్శిలను గూర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 64,475 బంగారు కుటుంబలను పి 4 సర్వే గూర్తించడం జరిగిందని ఆమె తెలి పారు. ఈ కుటుంబాలకు ఉన్నత స్థాయిలో ఉన్న వివిధ వర్గాల నుంచి మార్గదర్శిలను ఎంచుకొని, ఈ మార్గదర్శిలను

బంగారు కుటుంబంతో అనుసంధానం చెయ్యాలని అధికారులను ఆదేశించారు. సేవ గుణం ఉన్న ఉన్నత స్థాయి వ్యక్తులు zeropoverty.ap.gov.in అనే వెబ్ సైట్‌లో మార్గదర్శి గా పేరు నమోదు చేసుకోని తమకు నచ్చిన బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. కెరీర్లో ఏ సమయంలో ఏ నిర్ణయం తీసుకోవాలో తెలియక చాలామంది అవకాశాలు వినియోగించుకోలేక పోతున్నారని, మార్గదర్శులు వారందరికీ ప్రభుత్వ పథకాలు, విద్యా, వైద్య, చదువు కోసం మాటసాయం చెయ్యాలని వాళ్లకు నచ్చితే ఆర్థిక సాయం చేసి. వారి కెరీర్‌ను డిజైన్ చెయ్యాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, డి ఆర్ డి ఎ పి డి శచి దేవి, జిల్లా పంచాయతి అధికారి శిరీష రాణి, నియోజకవర్గ మరియు మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు,మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**పశుసంవర్ధక శాఖ పని తీరు మరియు పురోగతి పై త్రైమాసిక సమీక్షా నిర్వహించిన కలెక్టర్**

జిల్లా కలెక్టర్ కార్యాలయం లో పశు సంవర్ధక శాఖ పనితీరు మరియు పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పశు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పాడి రైతుల అభివృద్ధికి దోహదపడే పథకాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. నిత్యం ప్రజల వద్దకు అందుబాటులో ఉండే సంచార పశు వైద్య వాహనాలు జిల్లాలో ఎన్ని ఉన్నాయి, వాటి పనితీరు మీద నియోజకవర్గస్థాయిలో నివేదిక అందించాలని అసిస్టెంట్ డైరెక్టర్లకు కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో దారిద్రరేఖకు దిగివున ఉన్న రైతుల్లో చాలామంది ఒక పశువుతో జీవనం సాగిస్తున్నారని వారి జీవన నైపుణ్యం పెంచేందుకు వెలుగు ద్వారా రెండవ పశువును అందించేందుకు కార్యచరణ సిద్ధం చేయాలని సంయుక్త సంచాలకులు డాక్టర్ బి మోహన్ రావు ను ఆదేశించారు. మారుతున్న జీవన విధానాలకు అనుగుణంగా సేంద్రీయ మాంస ఉత్పత్తికి జిల్లాలో దానికి తగిన కొన్ని క్లస్టర్లను అంటే ట్రైబల్ సప్లై మండలాలను గుర్తించి ఒక పైలట్ ప్రాజెక్టు మొదలుపెట్టడానికి ప్రణాళిక రూపొందించలన్నారు. వేసవికాలంలో ఏర్పడిన పశుగ్రాస కొరతను అధిగమించడానికి మండలాల వారీగా ఉన్న పశు సంఖ్యను బట్టి పదివేల ఎకరాల్లో బహువార్షికాలు మరియు ఏక వార్షిక పశుగ్రాస ఉత్పత్తికి కార్యచరణ రూపొందించాలని ఆదేశించారు దీనికి తగినట్టుగా మండలాల వారీగా లక్ష్యాలను సిద్ధం చేసి ఆ లక్ష్యాలను చేరుకోవడానికి కార్యాచరణ రూపొందించమని ఆదేశించారు. లైఫ్ టాక్ సెక్టర్ లో నిరుద్యోగ యువతలకు ఉపాధి కల్పనకు మరియు వ్యవస్థాపకంలో సంఖ్య పెంచేందుకు నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ గురించి అవగాహన సదస్సులు కల్పించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి రామ్మోహన్ రావు గారిని ఆదేశించారు. వేసవి కాలంలో పశువుల దాహార్తి తీర్చేందుకు అవసరమైన నీటి తొట్టెలను జిల్లాలో ఏర్పాటు చేశామని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి మోహన్ రావు కలెక్టర్ కి తెలియజేసారు. ఈ సమావేశంలో సహాయ సంచాలకులు, వెటర్నరీ అసిస్టెంట్లు సర్జన్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com